జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 6 సంచిక 76 | హైదరాబాద్, జనవరి 10 మంగళవారం 2023 | 8 పేజీలు | వెల : 5.00

**ముఖం చాటేస్తున్న ప్రథమ పౌరులు**
**సభలు పెడితే రచ్చరచ్చే ..**
**ఆ భయంతోనే వెనుకడుగు**
**అందని 15వ ఆర్థిక సంఘం నిధులు**
**కార్యరూపం దాల్చని ఎన్నికల హామీలు**
**సకాలంలో నిధులందక బిల్లులు పెండింగ్**
**రూ.40 వేల కోట్ల వరకు ఉంటాయని అంచనా**
**అత్యుత్సాహంతో ఇరుక్కుపోయిన గ్రామాల ప్రథమ పౌరులు**
**12,769 గ్రామ పంచాయతీల్లో 80శాతానికి పైగా ఇదే సమస్యలు**

# జనం సర్"పంచ్"లు



హైదరాబాద్, : నిధుల లేమితో అభివృద్ధికి, హామీల అమలుకు ఆమడ దూరంలో ఉన్న గ్రామాల్లో సర్పంచ్‌లు అయోమయ స్థితిలో ఉన్నారు. ఎలాగైనా బిల్లులు వస్తాయనుకుని సొంత డబ్బులతో పనులు పూర్తిచేసిన వారు అప్పుల్లో కూరుకుపోయారు. గెలుపే లక్ష్యంగా వాగ్ధానాలు గుప్పించి నాలుక కరుచుకున్నారు. సకాలంలో నిధులు అందకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా గ్రామ పంచాయతీలకు సుమారు రూ.40 వేల కోట్ల వరకు బిల్లులు పెండింగ్‌లో ఉండిపోయాయి. ఈ క్రమంలో రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన ప్రథమ పౌరులు, తమకు ఓట్లేసిన ప్రజల ముందు ముఖం చాటేయాల్సిన దుస్థితి ఏర్పడింది. అందుకు సన్నగిల్లిన నిధుల లభ్యత ఒకటైతే, శక్తికి మించి ఇచ్చిన వ్యక్తిగత వాగ్ధానాలు మరొక సమస్యగా చెప్పవచ్చు. సాధారణ ఎన్నికలు జరిగిన తర్వాత సరిగ్గా సంవత్సరానికి (2019లో), అదేస్థాయి పోటీతో గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరిగాయి. ఒక్కో పంచాయతీకి సుమారు డజను మంది అభ్యర్థులు పోటీకి దిగడంతో ప్రధాన పార్టీల నుంచి బరిలో దిగిన నాయకులు ఎలాగైనా గెలువాలన్న బలమైన ఆకాంక్షతో తమ శక్తి సామర్థ్యాలకు మించి వాగ్ధానాలు ఇచ్చారు. నిధుల విడుదల, వ్యయం గురించి ఏమాత్రం అవగాహన లేకుండా ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటీ నిలబెట్టుకోలేక పోయారు. ఆ వ్యవహారం ఇటు ప్రభుత్వానికి, అటు కొన్ని పంచాయతీల్లో ధనిక వర్గానికి చెందిన సర్పంచ్‌లు, పరిశ్రమలు అధికంగా ఉండి ఆర్థిక వన రులను సమకూర్చుకునే సామర్థ్యం ఉన్న గ్రామాల్లో పరిస్థితి కొంత మేరకు మెరుగ్గా ఉంది. వాస్తవ పరిస్థితులను పరిశీలిస్తే స్థానిక ప్రజా ప్రతినిధులకు సర్కారు వేల కోట్లు- బాకీ పడింది. గ్రామ పంచాయతీకి ఇవ్వాల్సిన బిల్లులతో పాటు-గా గ్రామాల్లో చేసిన ఇతర పనులకు వేల కోట్లకు పైగా బిల్లులను పెండింగ్ ఉన్నాయి. వీటిలో శ్మశాన వాటికలు, పల్లె ప్రకృతి వనాలు, మిషన్ భగీరథ వనులున్నాయి. సర్పంచ్‌ల అత్యుత్సాహంతో అంచనాకు మించి పనులు పూర్తికావడంతో ప్రభు త్వం అయోమయంలో చిక్కుకుంది. విడుదల చేస్తే ఆ మొత్తం ఏపాటికీ సరిపోక అధికారులు ఫ్రీజింగ్‌లో పెట్టారు. ఇటీవల కేంద్రం విడుదల చేసిన 15వ ఆర్థిక సంఘం నిధులతో సహా మొత్తం సర్కారు బాకీ పెరిగి పోయింది. దీంతో సర్పంచ్‌లు తిరుగుబాటు- మొదలుపెడుతున్నారు. అప్పులు తెచ్చి మరీ గ్రామాల్లో అభివృద్ధి పనులు పూర్తిచేసిన సర్ప ంచ్‌లకు రెండేళ్ళయినా బిల్లులు విడుదల కాకపోవడంతో సమస్య మరింతగా జఠిలమవుతోంది. ఒక్కో సర్పంచ్‌కు సగటు-న రూ.50 లక్షల నుంచి రూ.కోటి వరకు బిల్లులు రావాల్సి ఉంది. కేంద్ర నిధులతో అనుమతి లేని పనులు చేయడంతో బిల్లులు రాక, అప్పులు మొదల య్యాయి. రెండేండ్ల నుంచీ ఉపాధి హామీ నిధులతో గ్రామ పంచా యతీల్లో రైతు వేదికలను నిర్మించారు. ఒక్కో రైతు వేదికను రూ.18 లక్షల అంచనా వ్యయంతో నిర్మించగా.. ఇందులో రూ.12.5 లక్షలను కేంద్ర నిధులను వినియోగించుకున్నారు.

(మిగతా 2లో..)

## ఉమ్మడి ఖమ్మం జిల్లా నేతలతో కేసీఆర్ సమావేశం

### కేసీఆర్ మీటింగ్‌కు ఖమ్మం ఎమ్మెల్యేల డుమ్మా



హైదరాబాద్ : ఉమ్మడి ఖమ్మం జిల్లా నేతలతో బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రగతి భవన్‌లో సమావేశమయ్యారు. మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఎంపీలు నామానాగేశ్వర్‌రావు, రవిచంద్ర, పార్థసారథి, ఎమ్మెల్యేలు హరిప్రియ, సండ్ర వెంకటవీరయ్య, రాములు నాయక్, ఎమ్మెల్సీ మధు, జడ్పీ చైర్మన్ కమల్‌రాజ్ భేటీలో పాల్గొన్నారు. ఈ నెల 18న ఖమ్మంలో భారత్ రాష్ట్ర సమితి ఆవిర్భావ బహిరంగ సభ జరుగనున్నది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ సభ ఏర్పాట్లపై ఖమ్మం జిల్లా నేతలతో సీఎం చర్చిస్తున్నారు.పార్టీ ఆవిర్భావం అనంతరం తొలిసారిగా నిర్వహిస్తున్న సమావేశానికి ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్, ఢిల్లీ సీఎం కేజ్రీవాల్, పంజాబ్ సీఎం భగవంత్‌మాన్, కేరళ సీఎం పినరాయి విజయన్, యూపీ మాజీ సీఎం, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్‌తో పాటు పలువురు కీలక నేతలు హాజరయ్యే అవకాశం ఉన్నది.

(మిగతా 2లో..)

## గ్రామ పంచాయితీల నిధులు ఎక్కడ..?

### కెసిఆర్ ని ప్రశ్నించిన రేవంత్



హైదరాబాద్: గ్రామ పంచాయితీలకు చెందిన రూ.35 వేల కోట్ల సర్పంచ్‌ల నిధులను కేసీఆర్ ప్రభుత్వం దారి మళ్లించిందని టిపిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి ఆరోపించారు. హైదరాబాద్‌లో ఇందిరాపార్క్ ధర్నాచౌక్ వద్ద ' నిధులు, విధులపై సర్పంచ్‌ల శంఖారావం ' పేరుతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేపట్టిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పంచాయతీల అభివృద్ధి కోసం ఆస్తులు అమ్మి, అప్పులు చేసి సర్పంచ్‌లు పనులు చేశారన్నారు. సకాలంలో బిల్లులు చెల్లించక.. కొందరు సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు ఆత్మహత్యలు చేసుకున్నారని తెలిపారు. భిక్షాటన చేసి పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు ఇవ్వాల్సిన పరిస్థితులు వచ్చాయని ఎద్దేవా చేశారు. గ్రామపంచాయతీల నిధులను పెద్ద గుత్తేదారులకు ఇచ్చారని, గ్రామాల్లో చెట్లు చనిపోతే సర్పంచ్‌లను సస్పెండ్ చేస్తున్నారని రేవంత్ ధ్వజమెత్తారు. పట్టణ ప్రాంతాల్లో డ్రైనేజీ లోపాల వల్ల ప్రజల ప్రాణాలు పోతున్నాయని, దీనిపై పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని రేవంత్ ప్రశ్నించారు. ఈ ఏడాది కేవలం జీతాల కోసమే ఇప్పటి వరకు రూ.28 వేల కోట్లు అప్పుతెచ్చిన కేసీఆర్ ఇంకా మూడు నెలలపాటు ఉద్యోగులకు జీతాలు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. టిడిసి అధికారంలో ఉన్నా, కాంగ్రెస్ అధికారంలో ఉన్నా సర్పంచ్‌లకు గౌరవం ఉండేదని, ఎంఆర్వో ఆఫీసుకు వెళ్లినా, ఎంపీడీవో ఆఫీసు వెళ్లినా సముచిత గౌరవం దక్కేదని అన్నారు. సమస్యను చెప్తే పిలిచి పరిష్కరించే పరిస్థితి ఉండేదని, ప్రస్తుతం పరిస్థితులు పూర్తిగా తారుమారయ్యాయని అన్నారు.

## మినరల్ వాటర్ వ్యాపారంలోకి టిఎస్ఆర్టీసీ

**మార్కెట్ లోకి 'జీవా' విడుదల**



హైదరాబాద్: టిఎస్ఆర్టీసీ తన ఆదాయాన్ని పెంచుకునేందుకు మినరల్ వాటర్ వ్యాపారంలోకి దిగింది.. జీవా పేరుతో వాటర్ అమ్మకాలకు నేటి నుంచి శ్రీకారం చుట్టింది.. ఎంజీబీఎస్ లో నేడు జరిగిన ఒక కార్యక్రమంలో జీవా వాటర్ బాటిల్స్‌ను మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, ఆర్టీసీ ఎండీ సజ్జనార్ లు విడుదల చేశారు.. ఈ సందర్భంగా మంత్రి అజయ్ కుమార్ మాట్లాడుతూ, ప్రతేడాది 90లక్షల నీటిని టీఎస్ ఆర్టీసీ బయటనుంచి కొటుందని తెలిపారు. ఇక నుంచి సొంతంగా తయారు చేసుకున్న జీవానే వాడుతామన్నారు. జీవా వాటర్ వల్ల ఆర్టీసీకి కొంత ఆదాయం వచ్చే అవకాశం ఉందని మంత్రి తెలిపారు. ప్రస్తుతం లీటర్ బాటిళ్ళు అందుబాటులో ఉంటాయని, త్వరలో 250 ఎంఎల్, అర లీటర్ బాటిళ్ల ఉత్పత్తి ప్రారంభిస్తామన్నారు. కేంద్రం డీజిల్ ధరలు పెంచడం వల్ల ఆర్టీసీపై మోయలేని భారం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు . ప్రతిరోజూ రూ. 2కోట్లకు పైగా ధరల పెంపు వల్ల భారం పడుతున్నదని చెప్పారు.. ఆర్టీసీ ప్రైవేటీకరణ చేసినట్లు వస్తున్న వార్తల్లో వాస్తవం లేదన్నారు. ప్రస్తుతం ఉన్న 97 డిపోలు ఆర్టీసీ ఆధ్వర్యంలోనే నడుస్తున్నాయని పువ్వాడ అజయ్ స్పష్టం చేశారు. సజ్జనార్ ఆధ్వర్యంలో 27 డిపోలు లాభాల్లో నడుస్తున్నాయన్నారు. ఆర్టీసీని ఎట్టి పరిస్థితుల్లో ప్రైవేటీకరణ చేసే ప్రసక్తే లేదంటూ.. త్వరలోనే మరిన్ని కొత్త బస్సులను అందుబాటులోకి తెస్తామని పేర్కొన్నారు..

## అంతర్జాతీయ సినిమాకు హైదరాబాద్ వేదికగా మారాలి: మంత్రి కేటీఆర్



హైదరాబాద్ :కంటెంట్ ఉన్న సినిమా హిట్ అయినప్పుడు కంటెంట్ ఉన్న రాజకీయ నాయకుడు హిట్ అవుతాడని మంత్రి కేటీఆర్ అన్నారు. భారత అంతర్జాతీయ సినిమాకు హైదరాబాద్ వేదికగా మారాలని ఆయన చెప్పారు. ప్రసాద్ ల్యాబ్?లో నిర్వహించిన కార్యక్రమంలో కథా రచన పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ పుస్తకాన్ని దర్శకుడు దశరథ్ రాశారు. కంటెంట్ ఉన్న సినిమా పాన్ ఇండియా అయినప్పుడు.. కంటెంట్ ఉన్న వ్యక్తి పాన్ ఇండియాకు వెళ్లలేడాని కేటీఆర్ చెప్పారు. దశరత్ రాసిన కథా రచన పుస్తకాన్ని భాషా సాంస్కృతిక శాఖ ప్రచురించడం అభినందనీయమన్నారు. సృజనాత్మక కంటెంట్ అంటే తనకు చాలా ఇష్టమని మంత్రి కేటీఆర్ అన్నారు. పుస్తకాంటే తనకు చాలా ఇష్టమని అమెరికాలో ఉప్పుప్పుడు కూడా పుస్తకాలు చదివేవాడినని చెప్పారు. రోజుకు 12 దినపత్రికలు చదివేవాణ్ని అని తెలిపారు. సినీ పరిశ్రమలో అజ్ఞాత సూరీలు ఎంతో మంది ఉంటారని.. ప్రతి ఒక్కరూ ఒక కథ చెబుతుంటారన్నారు. కరోనా సమయంలో సీఎం కేసీఆర్ ప్రెస్ మీట్ కోసం ప్రజలు ఎంతో ఆతృతగా ఎదురుచూసేవారని చెప్పారు. ప్రజలకు సులభంగా అర్థమయ్యేలా చెప్పడం కేసీఆర్ లక్షణమన్నారు. వక్తలు మాట్లాడటం వెనుక ఎంతో విషయ పరిజ్ఞానం ఉంటుందని మంత్రి కేటీఆర్ గుర్తుచేశారు.

## తమిళనాడు అసెంబ్లీ నుంచి గవర్నర్ వాకౌట్



చెన్నై: తమిళనాడు అసెంబ్లీ నుంచి ఆ రాష్ట్ర గవర్నర్ ఆర్ రవి వాకౌట్ చేశారు. గవర్నర్ ప్రసంగం చేస్తున్న సమయంలో డీఎంకే సభ్యులు ఇవాళ సభలో గందరగోళం సృష్టించారు. నినాదాలు చేస్తూ ప్రసంగాన్ని అడ్డుకున్నారు. ఈ నేపథ్యంలో సీఎం స్టాలిన్ జోక్యం చేసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాసి ఇచ్చిన ప్రసంగాన్ని మాత్రమే రికార్డులోకి తీసుకోవాలని, గవర్నర్ తన ప్రసంగంలో కొత్తగా జోడించిన అంశాలను తీసివేయాలని సీఎం స్టాలిన్ స్పీకర్‌ను ఆదేశించారు.

**ఫూలే - అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)**
**అంబేడ్కర్ రాజనీతి మూవ్ మెంట్ (ARM)**
(A Unit of JAC Regn. No. 1047 of 2016)
Central Office: # 6-2-29/3/12, 3rd Floor, Doublat Plaza, Lakdi-ka-pool, Hyderabad-500004
https://ambedkarrajaneethi.com Email : ambedkarrajaneethimovement@gmail.com
**ఆత్మ గౌరవ పరిరక్షణే మన లక్ష్యం - రండి కదలిరండి**
బహుజన మిత్రులారా!
జై భీమ్
భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 74 సంవత్సరాలు అయినప్పటికీ 85 % బహుజనుల సమస్యలు సమస్యలుగానే ఉంటున్నాయి. అత్యధిక జనాభా కలిగి ఉన్న బహుజనులు కూడా, బహుజన సభ్యులను మెమోరాండం ద్వారానే ప్రభుత్వాలను అడుక్కుంటున్నారు. సమస్యలు అర్థం కాని అల్పసంఖ్యాక ఆధిపత్యకులాలు ఈ దేశాన్ని ఏలుతున్నారు. మన దేశాభివృద్ధి జరగాలంటే సమస్యలకు పరిష్కారం తెలిసిన బహుజనులు,ఫూలే పోరాట పటిమతో బాబా సాహెబ్ డా.అంబేడ్కర్గారు రాజ్యంగం ద్వారా కల్పించిన హక్కులతో ఒకరి సమస్యను ఒకరు సమర్థించుకుంటూ చేయి చేయి కలిపి ముందుకు సాధిద్దాం. బహుజన కులాల మధ్య అంతరాలను తొలిగించి సభ్యత్వాలను పెంపొందిస్తూ బహుజనుల ఆత్మ గౌరవాన్ని కాపాడుకొందాం.
సమ సమాజ స్థాపనకు ఈ సామాజిక ఉద్యమంలో లక్షలాది మంది మెంబర్స్‌గా చేరడం వల్ల మన సమస్యలను మనమే పరిష్కరించుకోవడమే కాకుండా బహుజన రాజ్యాధికారం వైపు నడిపించగలము.
**ప్రధాన ఆశయాలు**
**సమసమాజ స్థాపనకు ఫూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS) ఆశయాల పట్ల అవగహన కల్పించడానికి రండి.. కదలి రండి..**
1. బహుజన సమస్యలను సంవత్సరాల తరబడి పరిష్కారం కాకుండా పేదవాడిని ఇంకా పేదవాడుగా... గుడిసెలను ఇంకా పూడి గుడిసెలుగా... మురికి వాడలను ఇంకా మురికి కుపాలుగా చేస్తూ.. అల్ప సంఖ్యాక ఆధిపత్యకులాలు పరిపాలిస్తున్నారు. అందువల్ల దేశాభివృద్ధి కావాలంటే సమస్యలను పరిష్కరించే సత్తా ఉన్న అత్యధిక జనాభా కలిగిన బీసీలను ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలనేది ప్రతిపాదన.
2.మహిళలను అబలలుగా ఈ సమాజం చిత్రీకరిస్తుంది. కాబట్టి అబల కాదు సబల అని నిరూపించడానికి అన్ని రంగాల్లో మహిళలకు 50% రిజర్వేషన్లు కల్పించాలని ప్రతిపాదిస్తుంది.
3.ఏ కులం సమస్యలు ఆ కులం వారికే తెలుస్తాయి. కానీ 40 లక్షల జనాభా ఉన్న కులాలు ఇంకా అసెంబ్లీ మెట్లు ఎక్కలేదు. కాబట్టి 5 లక్షల జనాభా ఉన్న ప్రతి కులం నుండి నాయకులను అసెంబ్లీకి ఎమ్మెల్యేలుగా పంపాలని ప్రతిపాదన.
4. రిజర్వేషన్ల వల్ల రాష్ట్రం నాశనం అవుతుందని కొంతమంది అల్ప సంఖ్యాకులయిన పాలక కులాల వారు బాధపడుతున్నారు. అందువల్ల భారత రత్న బాబా సాహెబ్ డా.బి.ఆర్.అంబేడ్కర్ గారు భారత రాజ్యంగ పీఠికలో ప్రతిపాదించిన సమానత్వ సిద్ధాంతం ప్రకారం రిజర్వేషన్లను జనాభా ప్రాతిపదికన అన్ని రంగాల్లో అవకాశాలు కల్పిస్తూ మీరెంతో మీకంత ( మీ జనాభా ఎంతో మీకంత రిజర్వేషన్ ) అని ప్రతిపాదిస్తుంది.
5.డా. బీ.ఆర్.అంబేడ్కర్ గారు ప్రతిపాదించిన విధంగా ముస్లీం,క్రిస్టియన్,ఎస్సీ,ఎస్టీ,బుద్దిస్టులకు సేవరేట్ ఎలక్ట్రోరేట్ (ప్రత్యేక నియోజక వర్గాలు) అవసరమని ప్రతిపాదిస్తుంది.
6.సమతా కులం: కులాంతర వివాహం చేసుకున్న వారి యొక్క పిల్లలకు సమతాకులంగా నామకరణం చేస్తే ప్రభుత్వం అంగీకరించాలి. ఆ నవ తరానికి ఆర్థిక, రాజకీయ, ఉద్యోగ, విద్యా రంగాలలో ప్రాముఖ్యత ఇవ్వాలి మరియు వారి తల్లిదండ్రులకు ప్రాముఖ్యతతో కూడిన రక్షణ కల్పించాలి. తద్వారా 150 సంవత్సాలతో అంబేడ్కర్ కోరుకున్న కుల రహిత సమాజాన్ని చూడవచ్చు.
ఈ ప్రతిపాదనలలో ఏ ఒక్క ప్రతిపాదనను అంగీకరించినా...వారు ప్రతి ఒక్కరూ వారి వారి కుటుంబ సభ్యులతో సహా www.ambedkarrajaneethi.com వెబ్సైట్ ద్వారా సభ్యులుగా చేరి ఆశయ సాధనకు మద్దతు తెలిపి, బహుజన ఆత్మగౌరవాన్ని పరిరక్షించుకునేందుకు రండి.. కదలిరండి...
**కమిటీల నిర్మాణం**
రెండు తెలుగు రాష్ట్రాలలో రాష్ట్ర,జోనల్,పార్లమెంట్,అసెంబ్లీ, మండల స్థాయిలలో కమిటీల నిర్మాణం జరుగుతుంది.
ప్రతి కమిటీలో కనీసం 21 మంది లేదా అంతకంటే ఎక్కువమంది సభ్యులుగా ఉంటారు.
అదేవిధంగా ప్రతి కమిటీలో కనీసం 7 కులాల నుండి లేదా అంతకంటే ఎక్కువ కులాల నుండి ప్రాతినిధ్యం కలిగివుంటుంది.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నర్మెట లో నూతన వైద్య అధికారిగా డాక్టర్ కిశోర్ తాల్క



హైదరాబాద్ 9 జనవరి ప్రజాపాలన: ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నర్మెట లో నూతన వైద్య అధికారిగా డాక్టర్ కిశోర్ తాల్క పదవి బాధ్యత లు చేపట్టారు. జనగాం జిల్లా నర్మెట మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కు వైద్య అధికారిగా డాక్టర్. కిశోర్ తాల్క సోమవారం నాడు బాధ్యతలు చేపట్టినట్లు తెలిపారు. డాక్టర్. కిశోర్ దేవరుప్పుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి డెప్యుటేషన్ పై నర్మెట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చినట్లు సమాచారం.

## వార్ రూం కేసు- మల్లు రవికి నోటీసులు



హైదరాబాద్ : కాంగ్రెస్ వార్ రూం విషయంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీ మల్లు రవికి నోటీసులు ఇచ్చారు. సైబర్ క్రైం ఎస్ఐ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మల్లు రవికి 41 సీఆర్పీసీ నోటీసులు ఇచ్చారు. ఈనెల 12వతేదీన విచారణకు హాజరు కావాలని నోటీసులో కోరారు.. ఈ కేసుకు సంబంధించి ఆ పార్టీ రాజకీయ వ్యూహకర్త సునీల్ కనుగోలును సైబర్ క్రైమ్ పోలీసులు విచారించారు. దాదాపు రెండు గంటల పాటు విచారించిన పోలీసులు సోషల్ మీడియా పోస్టులకు సంబంధించిన వివరాలను సునీల్ నుంచి సేకరించినట్లు తెలుస్తోంది. మరోసారి సునీల్‌ను విచారణకు పిలిచే అవకాశం ఉన్నట్లు సమాచారం. విచారణ అనంతరం బయటకు వచ్చిన సునీల్ మీడియాతో మాట్లాడటానికి నిరాకరించాడు. ఇది ఇలా ఉంటే వార్ రూం వ్యవహారాలతో సునీల్ కు ఎటువంటి సంబంధం లేదని, ఇస్తే తనకు నోటీసులు ఇవ్వాలని మల్లు రవి సైబర్ పోలీసులను కోరారు.. ఈ నేపథ్యంలోనే మల్లు రవికి నోటీసులు అందజేశారు.

## అతిపెద్ద బ్లాక్ హోల్ భూమికి ముప్పు

236 మిలియన్ కాంతి సంవత్సరాలకు అవతల ఉన్న నక్షత్ర మండలం నుంచి అరుదైన విస్ఫోటనం కేంద్ర కృష్ణబిలం చుట్టూ ఉన్న అయస్కాంత క్షేత్రాన్ని ఆకస్మికంగా ఓ కుదుపు కుదపవచ్చని అంతర్జాతీయ పరిశోధకుల బృందం అంచనా వేసింది. సూర్యుడి కంటే పది రెట్లు పెద్దదైన బ్లాక్ హోల్?ను ఖగోళ శాస్త్రవేత్తలు కనుగొన్నారు. ఇది భూమి దగ్గరగా వచ్చినట్లు వారు తెలిపారు. మొదటిసారిగా ఒక బ్లాక్ హోల్ ను పాలపుంతలో గుర్తించినట్లు సైంటిస్టులు వెల్లడించారు. దీనికి గయియ బీహెచ్ 1 అని పేరు కూడా పెట్టారు. ఇంటర్నేషనల్ జెమిని అబ్జర్వేటరీ సాయంతో వీళ్లు దీన్ని గుర్తించారు. కాంతిని కూడా చొరబడనివ్వని అంతరిక్ష అగాథాలను బ్లాక్ హోల్స్(కృష్ణ బిలం) అంటారు. ఒఫియకస్ నక్షత్ర మండలానికి 1,600 కాంతి సంవత్సరాల దూరంలో ఉన్నట్టు వెల్లడైంది. అంతకు ముందు కనుగొన్న కృష్ణబిలం కంటే ఇది భూమికి మూడు రెట్లు చేరువలో ఉంది. ఇది నక్షత్ర ద్రవ్యరాశి విభాగానికి చెందినదని పరిశోధకులు భావిస్తున్నారు. అసాధారణ అంతరిక్ష భాగాల పరిణామక్రమం గుట్టు విప్పేందుకు ఎంతగానో ఉపకరిస్తుందని ఆశిస్తున్నారు. నాసా నెయిల్ గెహ్రెల్స్ స్విఫ్ట్ అబ్జర్వేటరీ , ఐరోపా స్పేస్ ఏజెన్సీ ఎక్స్ ఎంఎం న్యూటన్ శాటిలైట్ నుంచి అల్ట్రా వయెలెట్ (అతినీల లోహిత కిరణాలు) ఎక్స్‌రే సాధనాలు ఉపయోగించి ఈ మేరకు గణాంకాలను సేకరించింది. ఇతర మార్గాల అణుధార్మికత వంటి అధ్యయనాలను చేయ గలిగింది. గామా కిరణాలపై పరిశోధనలు సాగిస్తున్న నాసా స్విఫ్ట్ స్పేస్ అబ్జర్వేటరీ ఈ నక్షత్ర మండలాన్ని 2018 మే లో మొదట కనుగొన గలిగింది. అతినీల లోహిత కిరణాలు 12 సార్లు వెల్లువలా వెలువడి తరువాత నిదానంగా క్షీణించాయని పరిశోధకులు చెప్పారు. ఇది అంతకు ముందు గమనించని ఉన్నత స్థాయికి సంకేతంగా పేర్కొన్నారు. జూన్‌లో నక్షత్ర కూటమికి చెందిన అత్యంత శక్తివంతమైన ఎక్స్‌రే వెల్లువ అదృశ్యమైంది. పెద్ద నక్షత్ర మండలాలు తమ కేంద్రం మధ్యలో తరచుగా భారీ కృష్ణబిలాలకు చోటిస్తుంటాయి. ఈ కృష్ణబిలాలపై పదార్థ సముదాయం పడితే ఆ బిలం చదునైన ప్రక్రియలో విస్తారంగా దాన్ని గ్రహిస్తుంది. ఆ పదార్థం మెల్లగా సుడులు తిరుగుతూ లోపలికి జారుకుంటుంది. వేడెక్కి అతి నీల లోహిత కిరణాలను , తక్కువ శక్తి కలిగిన ఎక్స్‌రే కాంతిని విడుదల చేస్తుంది. కృష్ణబిలం సమీపాన ఉన్న వేడి అణువుల సముదాయ మేఘాన్ని కరోనా అని పిలుస్తారు. ఈ కరోనా నుంచే అత్యంత శక్తివంతమైన ఎక్స్‌రేలు వెలువడతాయి. కృష్ణబిలం నుంచి వెలువడే ఉద్గారాల కాంతి, ఎంతమేరకు పదార్థం అందులోకి వెళ్లిందో దానిపై ఆధారపడి ఉంటుంది. ఈ ఉద్గారాలు నక్షత్రం ద్వారా ప్రేరేపింపబడి కృష్ణబిలానికి అతి చేరువగా వెళ్తుందని , వాయువు ప్రవాహాన్ని ధ్వంసం చేస్తుందని, ఇది వరకు అనుకునేవారు. ఇప్పుడీ విస్ఫోటనం కన్నా ఆ ప్రక్రియ వేగంగా నిర్వీర్యమౌతుందని తాము చూపించ గలిగామని పరిశోధకులు వెల్లడించారు. ఈ ప్రక్రియలో అత్యంత శక్తివంతమైన ఎక్స్‌రే ఉద్గారాలు అదృశ్యం కావడం , శాస్త్రవేత్తలకు ఓ ఆధారాన్ని అందించింది. కృష్ణబిలం అయస్కాంత క్షేత్రం వేడి అణువులను సృష్టించి కరోనాను స్థిరంగా ఉంచుతుందని అందువల్ల ఎలాంటి అయస్కాంత మార్పులైనా ఎక్స్‌రే లక్షణాలపై ప్రభావం చూపుతాయని కెనరీ ఐలాండ్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్ శాస్త్రవేత్త జోసెఫా టెకెర్రా గొంజలెజ్ వివరించారు. ఉత్తర ధ్రువంగా మారినప్పుడు అలాగే అటుఇటు మార్పులు చెందినప్పుడు అయస్కాంత క్షేత్ర తిరోగమనాన్ని అధ్యయనం చేయడానికి అనువుగా ఉంటుందని చెప్పారు. ఏదైనా ఒక నక్షత్రం దాని గురుత్వాకర్షణ శక్తిని కోల్పోవడం వల్ల కృష్ణ బిలాలు ఏర్పడతాయి. ఒక పాలపుంతలో ఇలాంటివి పదికోట్లకు పైగా ఉంటాయన్నారు.

# పార్టీ పదవులు కూడా ఫ్రీ

హైదరాబాద్, జనవరి9 :బీఆర్ఎస్ జమానాలో పైసలే కాదు, పార్టీ పదవులు కూడా 'ఫ్రీ' గానే వస్తాయి. ఉచిత కదువాలు కప్పుకుంటే చాలు, ఖర్చులే కాదు, కావాలంటే ఎక్స్చేంజి, షేరింగ్ ఆఫర్లు, నజరానాలు అందుకోవచ్చును. అయితే అందుకు కొన్నికండిషన్స్ అప్లయ్ అవుతాయి. షరతులు వర్తిస్తాయన్న మాట. అయితే అవేమీ మరీ అంత కఠిన షరతులు కూడా కాదు. మీరు అలనాటి లంకలో పుట్టిన రాక్షసులే అయినా ఫర్వాలేదు ... మీకు ఏపీలో కాసింత గుర్తింపు ఉంటే చాలు,అలాగే నాలుగైదు పార్టీలు మారిన అనుభవము ఉంటే అది అదనపు అర్హత అవుతుంది. అలాగే, పోటీ చేసిన ప్రతి ఎన్నికలో ఓడి పోయిన అనుభవము ఉంటే ఇక తిరుగే లేదన్న మాట ... అలాంటి వారి కోసం బీఆర్ఎస్ తలుపులు ఎప్పుడూ బార్లా తెరుచుకునే ఉంటాయి. సరే .. ఇదంతా ఏదో కాసింత తికమకగా గందరగోళం వుంది కదూ. ఇక డైరెక్ట్'గా పాయింట్లోకి వచ్చేద్దాం. తెలంగాణ రాష్ట్ర సమితి ( తెరాస) పేరును భారత రాష్ట్ర సమితి (భారాస) గా మార్చిన తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్, బంగారు తెలంగాణ బాటలో దేశాన్ని 'బంగారు భారత్' గా అభివృద్ధి చేసే పవిత్ర ఆశయంతో అడుగులు వేస్తున్నారు కదా.. పార్టీని ఇతర రాష్ట్రాలకు విస్తరించాలని సంకల్పించారు. అందులో భాగంగా ఆంధ్ర ప్రదేశ్' మీద కేసీఆర్ ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించారు. సొంత రాష్ట్రం సంగతి తర్వాత చూసుకుందామని, ముందు పక్కరాష్ట్రం ఏపీకి పార్టీ అధ్యక్షుడిని అప్పాయింట్ చేశారు. అలాగే, ఏపీలో పార్టీలో చేరేందుకు ముందుకొచ్చే వారి కోసం ఒక బంపర్ ఆఫర్లు కూడా ఇచ్చారని అంటున్నారు. సహజంగా రాజకీయ నాయకులు ఒక పార్టీ నుంచి మరో పార్టీలో చేరేటప్పుడు, మంది మర్బాలాన్ని వెంట తీసుకు వెళ్లేందుకు, పెట్రోల్ ఖర్చులతో పాటుగా అనుచరుల విందు వినోదాలకు చేతి చమురు వదిలించుకోవలసి వస్తుంది. కానీ, ఏపీ నుంచి బీఆర్ఎస్'లో చేరేవారి కోసం కేసీఆర్, చుక్క చేతి చమురు అవసరంలేని బంపర్ ఆఫర్ ప్రకటించారని అంటున్నారు. బీఆర్ఎస్ లో చేరే నాయకులు, ఇంటి గడప దాటి కాలు బయట పెట్టింది మొదలు తిరిగి ఇల్లు చేరే వరకు అన్ని సదుపాయాలు బీఆర్ఎస్ చూసుకుంటుంది. అంతే, కాదు పక్క రాష్ట్రం నుంచి వచ్చిన వారికి అతిథి మర్యాదలు చేయడంతో పాటుగా బరువైన గిఫ్ట్ పాకెట్స్ కూడా ఐచ్చి పంపుతున్నారని అంటున్నారు. ఇటీవల ఆంధ్ర ప్రదేశ్ నుంచి మూడు పార్టీలు మారిన జనసేన నాయకుడు తోట చంద్రశేఖర్, ఐఆర్ఎస్ మాజీ అధికారి పార్థసారథి, మాజీ మంత్రి రావెల కిషోర్ బాబు బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. చంద్రశేఖర్'ను ఏపీ రాష్ట్ర శాఖ అధ్యక్షునిగా నియమించారు. ఈ ముగ్గురు ఏపీ నుంచి హైదరాబాద్' చేరుకొని, భారాస కార్యాలయంలో కేసీఆర్ సమక్షంలో పార్టీలో చేరారు. ఆ ముగ్గురు నాయకుల వెంట వారి అనుచరులు భారీగానే 'లగ్జరీ' కార్లలో తరలివచ్చారు. తెలంగాణ బీఆర్ఎస్ నాయకులు ఫ్లెక్సీలు, స్వాగత తోరాణాలు కట్టి ఘనంగా స్వాగతం పలికారు. ఖర్చుకు వెనకాడకుండా భారీగా ఖర్చు పెట్టారు. నిజానికి ఈ ఘన స్వాగతాలు, అతిథి సత్కార్యాలు చూసిన ఏపీలో ఎటూ కాకుండా ఉన్న రాజకీయ నిరుద్యోగులు, పోలో మంటూ బీఆర్ఎస్'లో చేరేందుకు పరుగులు తీస్తున్నారని టాక్ వినిపిస్తోంది. అందులోను ఉచితాలకు అలవాటు పడిన ప్రాణాలు కదా .. మందు మాకు మర్యాదలు ఉచితంగా వస్తుంటే ఎలా కాదనగలరు.. అయితే విందు వినోదాల కోసం పార్టీలో చేరే వారు, నిజంగా పార్టీ కోసం పనిచేస్తారా, అంటే అది వేరే విషయం అంటున్నారు పరిశీలకులు.

# జనం సర్"పంచ్"లు

(మొదటి పేజీ తరువాయి)

మిగతా నిధులను సర్పం చ్‌లే సమకూర్చి ఏడాదిన్నర కిందటే నిర్మాణాలు పూర్తిచేశారు. కానీ ఇంతవరకు వారికి బిల్లులు విడుదల కాలేదు. ఈ తరహాలోనే గ్రామాల్లో డ్రైనేజీలు, సీసీ రోడ్లు, మొక్కల పెంపకం, ఇంకుడు గుం తలు, డంపింగ్ యార్డులు ఇతర అభివృద్ధి పనుల బిల్లుల కోసం కూడా సర్పంచ్‌లు ఎదురుచూస్తున్నారు. ప్రతి నెలా పంచాయతీ కార్మికుల జీతాలు, ట్రాక్టర్ ఈఎంఐ, డీజిల్ ఖర్చులు, కరెంట్ బిల్లులు చెల్లిం చటానికి అప్పులు చేస్తున్నామని, వీటిపై వడ్డీ భారీగా పెరుగుతోందని సర్పంచ్‌లు చెబుతున్నారు. వీటితో పాటు-గా శ్మశాన వాటికలు, పల్లె ప్రకృతి వనాలు నిర్మించారు. స్థాయిక ఎమ్మెల్యేలు చొరవ తీసుకుని నిర్ణీత సమయాలను కేటాయించి, సర్పంచ్‌లపై ఒత్తిడి పెట్టి నిర్మాణాలు పూర్తి చేశారు. కానీ, బిల్లులు మాత్రం ఇప్పించలేక పోయారు. దీంతో రాష్ట్రంలో 80శాతానికి పైగా గ్రామాల్లో సర్పం చ్‌లు అప్పుల్లో కూరుకు పోయారు. బిల్లులు అందకపోవడంతో వడ్డీ కట్టలేక సతమతమవు తున్నారు. జిల్లా కలెక్టర్లు టార్గెట్లు- పెట్టి, సస్పెన్షన్లతో భయపెట్టి ఉరికించి పనులు చేయించుకున్న తర్వాత ఇప్పుడు బిల్లులు ఇవ్వక చేతులెత్తేశా రని వారంతా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**పల్లె ప్రగతితోనే కష్టాలు, స్వీయ ఆదాయం ప్రశ్నార్థకం**

పల్లె ప్రగతి కార్యక్రమంతో గ్రామాల రూపురేఖలు మార్చేస్తున్నా మని స్థానికంగా గొప్పలు చెప్పుకున్న సర్పంచ్‌లు ఇప్పుడు ప్రజల్లో ముఖం చాటేశారు. ప్రతీ గ్రామంలో హరితహారం నర్సరీల నిర్వహణ, ఆ మొక్కలను కాపాడటం, గ్రామీణ పార్కులు, చెత్త డంపింగ్ యార్డులు, శ్మశాన వాటికలూ.. ఇవన్నీ పంచాయతీలకు భారమవుతు న్నాయి. వీటి నిర్మాణం, నిర్వహణ బాధ్యతలన్నీ సర్పంచ్‌లకు అప్పగించింది. అందుకు తగిన నిధులను సమకూర్చుకునే బాధ్య తలను కూడా ఇచ్చింది. దీంతోనే గ్రామాల సర్పంచ్‌లకు అప్పులు ఎక్కువయ్యాయి. రాష్ట్రంలో మొత్తం 12,769 గ్రామ పంచాయతీ లుండగా 7100 మైనర్ పంచాయతీలున్నాయి. వీటితో కొత్తగా ఏర్పా-టైన గ్రామాలు 4383 ఉన్నాయి. ఇవన్నీ మరింత చిన్న పంచాయతీలు. 500 నుంచి 600 వరకు జనాభా ఉన్నవి మాత్రమే. వీటికి స్వీయ ఆదాయం చాలా తక్కువ. అటు- ప్రభుత్వం నుంచి వచ్చే పల్లె ప్రగతి నిధులు కూడా తక్కువే. ఇక చిన్న గ్రామ పంచాయతీలైతే తీవ్ర కష్టాలు ఎదు ర్కొంటు-న్నాయి. అలాంటి గ్రామాల్లో ప్రభుత్వం చెప్పిన పనులన్నీ చేసిన సర్పంచ్‌లు ఇప్పుడు రోడ్డున పడ్డారు.

## ఉమ్మడి ఖమ్మం జిల్లా నేతలతో కేసీఆర్ సమావేశం

(మొదటి పేజీ తరువాయి)

జాతీయ రాజకీయాల్లోకి వెళ్లేందుకు ఇప్పటికే రాష్ట్ర ప్రజల ఆశీర్వాదం కోరిన సీఎం కేసీఆర్, ఈ సభ ద్వారా దేశ రైతాంగానికి, రాజకీయ పక్షాలకు స్పష్టమైన సందేశం ఇవ్వాలని భావిస్తున్నట్లుగా తెలుస్తున్నది. బీఆర్ఎస్ ద్వారా దేశ వ్యవసాయరంగంలో తీసుకొచ్చే మార్పులపై ఈ సభ ద్వారా వివరించనున్నట్టు సమాచారం.

### కేసీఆర్ మీటింగ్‌కు ఖమ్మం ఎమ్మెల్యేల డుమ్మా

ప్రగతిభవన్‌లో ఉమ్మడి ఖమ్మం జిల్లా నేతలతో సీఎం కేసీఆర్ భేటీ అయ్యారు. మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఎంపీ నామానాగేశ్వర్‌రావు తో పాటుగా ఎమ్మెల్యేలు, ఎంపీలు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ నెల 18న నిర్వహించే భారీ బహిరంగ సభ, జిల్లాలో పార్టీ పరిస్థితిపై చర్చిస్తున్నట్లుగా సమాచారం. అయితే ఈ భేటీకి కొత్తగూడెం, పాలెరు ఎమ్మెల్యేలు వనమా వెంకటేశ్వర రావు, కందా ఉపేందర్ డుమ్మా కొట్టారు. ఇది కాస్తా చర్చనీయాంశంగా మారింది. ఖమ్మంలో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి పార్టీ వీడతారన్న చర్చ నడుస్తోన్న నేపథ్యంలో ఈ భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది.

**కేసీఆర్ జిల్లాల టూర్**

మహబూబాబాద్, కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ల ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారైంది. ఈ నెల 12న ఉదయం మహబూబాబాద్, అదేరోజు మధ్యాహ్నం భద్రాద్రి కొత్తగూడెం కలెక్టరేట్లను సీఎం కేసీఆర్ ప్రారంభిస్తారు. 18న ఖమ్మం కలెక్టరేట్‌ను ప్రారంభించి.. అక్కడ నిర్వహించే బహిరంగ సభలో కేసీఆర్ మాట్లాడుతారు. ఈ సభకు మహబూబాబాద్, కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను సమీకరించనున్నారు.

## కాళేశ్వరం మూడో టీఎంసీపై స్టేటస్ కోను సవరించిన సుప్రీంకోర్టు



హైదరాబాద్ : కాళేశ్వరం ప్రాజెక్టు మూడో టీఎంసీ పనులపై తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు ఊరటనిచ్చింది. మూడో టీఎంసీపై గతంలో ఇచ్చిన ఉత్తర్వులను కోర్టు సవరించింది. జస్టిస్ కేఎం జోసెఫ్, జస్టిస్ బీవీ నాగరత్న ధర్మాసనం స్టేటస్ కో ఉత్తర్వులను తుది తీర్పు వచ్చేలోపు అనుమతులపై నిర్ణయం తీసుకునేలా సవరిస్తూ.. మూడో టీఎంసీ అనుమతుల విజ్ఞప్తుల పరిశీలనకు గోదావరి బోర్డు, సీడబ్ల్యూసీకి అనుమతి ఇచ్చింది. తుది ఉత్తర్వుల మేరకే అనుమతులు లోబడి ఉంటాయని ఈ సందర్భంగా ధర్మాసనం తెలిపింది. అయితే, సర్వోన్నత న్యాయస్థానం తీర్పునకు కట్టుబడి ఉంటామని విచారణ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం తెలిపింది. ప్రాజెక్టుకు భూములు ఇవ్వదలచుకున్న రైతులకు కోర్టు అనుమతి ఇచ్చింది. మూడో టీఎంసీని వ్యతిరేకిస్తూ గతంలో సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. చెరువకు శ్రీనివాస్‌రెడ్డి అనే వ్యక్తితో పాటు పలువురు రైతులు ఈ పిటిషన్లు దాఖలు చేశారు. అయితే, రాజకీయ కారణాలతో కాళేశ్వరానికి అడ్డుపడుతున్నారని ప్రభుత్వం వాదనలు వినిపించింది.

## యాపిల్ స్టోర్స్‌లో ఉద్యోగాలు... వారానికి 40 గంటలే పని



భారత్‌లో త్వరలోనే రిటైల్ స్టోర్లను తెరిచేందుకు యాపిల్ కంపెనీ సిద్ధమైంది. తొలుత ముంబై, ఢిల్లీలో స్టోర్లను ప్రారంభించనుంది. అప్‌కమింగ్ రిటైల్ స్టోర్స్‌లో పలు జాబ్ ఓపెనింగ్స్‌ను యాపిల్ తన వెబ్‌సైట్‌లో పోస్ట్ చేసింది. టెక్నికల్ స్పెషలిస్టు, బిజినెస్ ఎక్స్‌పర్ట్, సీనియర్ మేనేజర్, స్టోర్ లీడర్, జీనియస్ పోస్టులకు రిక్రూట్‌మెంట్ ప్రాసెస్ మొదలుపెట్టింది. యాపిల్ ఇండియా రిటైల్ స్టోర్స్‌లో పనిచేసే ఉద్యోగులు వారానికి 40 గంటలు పనిచేయాల్సి ఉంటుందని కంపెనీ ప్రకటించింది. అభ్యర్థులకు ఇంగ్లీష్‌తో పాటు స్థానిక భాషపై పట్టు ఉండాలని సూచించింది. ఇక జాబ్ పోస్టింగ్స్‌లో జీతాల గురించి ఎలాంటి ప్రస్తావన లేదు. 2020లో యాపిల్ భారత్‌లో తన అధికారిక ఈ – స్టోర్ లాంచ్ చేసింది. 2021లోనే ముంబైలో తొలి రిటైల్ ఔట్ లెట్ ప్రారంభించాలనుకున్నా కోవిడ్ కారణంగా అది ఆలస్యమైంది. చైనాలో కొవిడ్ చట్టాలు కఠినంగా అమలవుతున్న క్రమంలో భారత్‌ను ప్రొడక్షన్ హబ్‌లలో ఒకటిగా మలిచేందుకు యాపిల్ ప్లాన్ చేస్తోంది. చైనా తర్వాత భారత్, వియత్నాంల్లో తన ప్రొడక్షన్ యూనిట్లను విస్తరించేందుకు యాపిల్ కసరత్తు చేస్తోంది.

## రైతు శ్రేయస్సు కోసం అహర్నిశలు కృషి : మంత్రి హరీశ్‌రావు

మెదక్ : రైతు శ్రేయస్సు కోసం తెలంగాణ ప్రభుత్వం అహర్నిశలు శ్రమిస్తుందని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. మెదక్ జిల్లా తూప్రాన్ శివారులో రూ. 4.98కోట్ల వ్యయంతో నిర్మించిన వ్యవసాయ గ్రైన్ మార్కెట్ యార్డును మంత్రి సోమవారం ప్రారంభించారు. ముఖ్యమంత్రి గజ్వేల్ నియోజకవర్గం నుంచి వహించడంతో గజ్వేల్ రూపురేఖలు మారాయని పేర్కొన్నారు. రైతులు పండించే పంటకు సరైన మార్కెట్ లేని పరిస్థితుల్లో నేడు మూడు మార్కెట్లు నిర్మించుకున్నామన్నారు. ఉచిత కరెంటు, సాగునీరు అందించడంతో పాటు పెట్టుబడి సాయంగా రైతుబంధు, రైతుబీమా ఇస్తున్నట్లు పేర్కొన్నారు. రైతుబంధు ద్వారా రాష్ట్రంలో రూ. 65వేలకోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. రైతు చనిపోతే రైతుబీమా ద్వారా రూ. 5లక్షల ఇచ్చి రైతు కుటుంబాన్ని ఆదుకుంటున్నామని ఇప్పటివరకు రూ. 98వేల మంది రైతుల కుటుంబాలకు రైతుబీమా అందించమన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా నీరు అందిస్తున్నామన్నారు. ఎండాకాలంలో కూడా హల్దీ వాగు చెక్ డ్యామ్‌లపై నుంచి మత్తడి దూకుతున్నదన్నారు.

## చలి గుప్పిట్లోనే రాజధాని ప్రాంతం..

న్యూఢిల్లీ: దట్టమైన పొగ మంచు, తీవ్రమైన చలి గాలులతో ఉత్తరాది వణికిపోతోంది. ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రాలేని పరిస్థితి నెలకొంది. దట్టంగా మంచు తెరలు కమ్మేయడంతో ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్కు పడిపోతున్నాయి. రాజధాని న్యూఢిల్లీలో వరుసగా ఐదో రోజూ అతితక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. దీంతో ఢిల్లీ సహా రాజధాని పరిసర ప్రాంతాల్లో దట్టమైన పొగమంచు ఆవరించింది. పంజాబ్ అంతటా గాలిలో తేమ శాతం ఎక్కువగా ఉండటంతో చండీగఢ్, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్ తదిర ప్రాంతాలపై మంచు దుప్పటి కప్పేసినట్లు భారత వాతావరణ శాఖ తెలిపింది. సఫ్దర్జంగ్ ప్రాంతంలో ఈ ఉదయం కనిష్ఠ ఉష్ణోగ్రతలు 3.8 డిగ్రీల సెల్సియస్గా నమోదయ్యాయి. లోధి రోడ్, ఆయానగర్, రిడ్జ్లో ఉష్ణోగ్రతలు 3.6 డిగ్రీలు, 3.2 డిగ్రీలు, 3.3 డిగ్రీలుగా నమోదైనట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. తీవ్రమైన చలిగాలులు, దట్టమైన పొగమంచు కారణంగా విజబిలిటీ చాలా తక్కువగా ఉన్నట్లు తెలిపింది. దూరంలోని వాహనాలు కనిపించలేని పరిస్థితి నెలకొంది. దీంతో రోడ్డు, రైలు, విమాన మార్గాల్లోని రాకపోకలపై తీవ్ర ప్రభావం పడుతోంది. ఉదయం 5:30 గంటల ప్రాంతంలో ఢిల్లీలో 40 మీటర్ల కంటే దూరంలో ఉన్న వాహనాలు కనిపించని పరిస్థితి. సఫ్దర్జంగ్ 25 మీటర్లు, పాలంలో 50 మీటర్ల కంటే దూరంలోని వాహనాలు కనిపించలేదని వాతావరణ శాఖ తెలిపింది. మరో మూడు, నాలుగు రోజులపాటు ఇదే పరిస్థితి కొనసాగే అవకాశం ఉన్నట్లు పేర్కొంది.


## బీజేడీ వెర్సెస్ బీజేపీ

భువనేశ్వర్ జనవరి9 :ఒడిశా సీఎం నవీన్ పట్నాయక్ వివాదాలకు దూరంగా ఉంటారు. తన పని తాను చేసుకుపోతూ ఉంటారు. ప్రజా సంక్షేమం, రాష్ట్ర ప్రగతే లక్ష్యంగా ఆయన పని తీరు ఉండటంతో జనం మెచ్చిన సీఎంగా పాతికేళ్లుగా ఒడిశా ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నారు. ఆయన పార్టీ బిజూ జనతాదళ్(బీజేడీ) ఓటమి ఎరుగని పార్టీగా గుర్తింపు పొందింది. గుజరాత్ లో బీజేపీ సర్కార్ తరువాత సుదీర్ఘ కాలం అధికారంలో ఉన్న పార్టీగా బీజేడీ నిలుస్తుంది. పాతికేళ్లయినా రాష్ట్రంలో ఆ పార్టీ పట్ల ప్రజా వ్యతిరేకత లేదు. పైపెచ్చు అభిమానం రోజు రోజుకూ పెరుగుతోంది. నవీన్ పట్నాయక్ వివాదరహితుడిగా పేరొందారు.నవీన్ పట్నాయక్ కు బీజేపీతో పేచీ వచ్చింది. అయితే ఈ పేచీకి కారణం రాజకీయం కాదు.. ఓ హాకీ స్టేడియం. ఔను హాకీ స్టేడియమే బీజేపీ, బీజేడీ మధ్య మాటల మంటలను రగిల్చింది. ఈ నెల 13 నుంచీ ఎఫ్ఐహెచ్ ఒడిశా మెన్స్ వరల్డ్ హాకీ కప్ టోర్నీ జరగనుంది. వరల్డ్ హాకీ కప్ టోర్నీ కోసం రూర్కెలాలో నవీన్ పట్నాయక్ సర్కారు అత్యాధునిక బిర్సా ముండా హాకీ స్టేడియం నిర్మించింది. ఇదే ప్రపంచంలో అతి పెద్ద హాకీ స్టేడియం అంటూ ఒరిస్సా సర్కారు భారీఎత్తున ప్రచారం చేసుకుంటోంది. అయితే ఈ ప్రచారం ఎందుకో బీజేపీకి రుచించలేదు.నవీన్ పట్నాయక్ సర్కార్ ప్రచారాన్ని తిప్పి కొడుతోంది. ప్రతిష్ఠాత్మ టోర్నీకి ముందు ఈ స్టేడియం బీజేపీ, బీజేడీల మధ్య మాటల యుద్ధానికి కారణమైంది. బిర్సా ముండా హాకీ స్టేడియం ప్రపంచంలో నాలుగో పెద్ద స్టేడియం మాత్రమేనని బీజేపీ గట్టిగి చెబుతుండగా, టర్నేషనల్ హాకీ ఫెడరేషనే బిర్సా ముండా స్టేడియంను ప్రపంచంలో అతిపెద్ద హాకీ స్టేడియంగా గుర్తించి సర్టిఫికెట్ సైతం ఇచ్చిందని ఒడిస్సా సర్కారు వాదిస్తోంది.అసలింతకీ స్టేడియం విషయంలో బీజేపీ ఎందుకు ఇంతగా స్పందింస్తోందన్న దానికి మాత్రం.. అహ్మదాబాద్ లోని నరేంద్రమోడీ స్టేడియం కారణమని అంటున్నారు. మొతేరాలోని సర్దార్ వల్లభాయ్ పటేస్ స్టేడియంను ఆధునీకరించి, 1.3లక్షల మంది కెపాసిటీతో నిర్మించి దానికి నరేంద్రమోడీ పేరు పెట్టారు. ఈ స్టేడియం 2020లో పూర్తయ్యింది. ఈ స్టేడియంకు ముందు వరకూ ఆస్ట్రేలియాలోని మెల్బోర్న్ క్రికెట్ గ్రౌండ్ (ఎంసీజీ) 90 వేల సీటింగ్ కెపాసిటీతో ప్రపంచంలోనే అతి పెద్దదిగా ఉండేది. దాని రికార్డును నరేంద్ర మోడీ స్టేడియం బద్దలు కొట్టి ప్రపంచంలోనే అతి పెద్ద క్రికెట్ స్టేడియంగా గుర్తింపు పొందింది.అందుకే ఇప్పుడు ఒడిశా సర్కార్ ప్రపంచంలోనే అతి పెద్ద హాకీ స్టేడియంను నిర్మించామని చెప్పుకోవడం బీజేపీకి రుచించడం లేదు. అందుకే ఇంటర్నేషనల్ హాకీ ఫెడరేషన్ బిర్సాముండా హాకీ స్టేడియంను ప్రపంచంలోనే పెద్ద హాకీ స్టేడియంగా గుర్తించినా అంగీకరించడానికి బీజేపీ ససేమిరా అంటోందని బీజేడీ చెబుతోంది.

## సంతానోత్పత్తిపై కరోనా ప్రభావం..

హైదరాబాద్,జనవరి9 : కోవిడ్-19 ప్రపంచాన్ని పట్టిపీడిస్తోంది. మూడేళ్లు గడిచినా.. రూపాలను మార్చుకుంటూ మనుషులపై అటాక్ చేస్తోంది. ఇదిలా ఉంటే కోవిడ్ వచ్చి కోలుకున్నప్పటికీ దీర్ఘకాలికంగా దాని ప్రభావానికి గురువుతోంది శరీరం. వ్యాధి తగ్గిపోయినా శ్వాసకోశ ఇబ్బందులు, ఇతరత్రా సమస్యలతో సతమతం అవుతున్నారు. తాజాగా అధ్యయనం మరో షాకింగ్ విషయాన్ని వెలుగులోకి తీసుకువచ్చింది. సార్స్ కోవ్-2 వైరస్ సంక్రమించిన తర్వాత వీర్యం నాణ్యతపై ప్రతికూల ప్రభావం చూపిస్తున్నట్లు ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(ఎయిమ్స్) పరిశోధకులు(ఎయిమ్స్) తేల్చారు. 30 మంది పురుషులపై జరిపిన అధ్యయనంలో ఈ విషయం వెలుగులోకి వచ్చింది.వృషణ కణజాలంలో ఉండే యాంజియోటెన్సిన్ -కన్వర్టింగ్ ఎంజైమ్ రిసెప్టర్(ఏస్2) ద్వారా అవయవ నష్టానికి కోవిడ్ వైరస్ కారణం అవుతుందని పరిశోధనల్లో తేలింది. ఈ ఎంజైమ్ సార్స్ కోవ్ -2 స్పైక్ ప్రొటీన్ కు గ్రాహకంగా పనిచేస్తుందని.. వైరస్ కణాల్లోకి ప్రవేశించేందుకు సహకరిస్తోందని తేలింది. దీంతో వీర్యం నాణ్యతపై ప్రభావం చూపించడంతో, పురుషుల్లో సంతానోత్పత్తి సామర్థ్యంపై ప్రభావం చూపిస్తున్నట్లు తేలింది. అక్టోబర్ 2020- ఏప్రిల్ 2021 మధ్య ఎయిమ్స్ పాట్నా ఆస్పత్రి పరిశోధకులు 19-45 ఏళ్ల వయసు గల 30 మంది కోవిడ్ రోగులపై అధ్యయనం చేశారు. వీర్య కణాల నమూనాలపై రియల్-టైమ్ రివర్స్ ట్రాన్స్క్రిప్టేజ్ పరీక్షను నిర్వహించారు పరిశోధకులు. అయితే ఈ పరిశోధనల్లో వీర్యం నాణ్యత, పరిమాణం, వీర్య కణాల కదలిక, స్మెర్మ్ కాన్సన్ట్రేషన్, స్మెర్మ్ కౌంట్ ఇలా ప్రతిదానిపై ప్రభావం కనిపించినట్లు పరిశోధకులు తెలిపారు.

# తెలంగాణ రాజకీయం మారుతోందా ?



హైదరాబాద్, జనవరి9 : తెలంగాణ ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉంది. ఆ విషయంలో ఎవరికీ డౌట్ లేదు. అప్పులు దొరకకపోవడం వల్లనే... కేంద్రం ఇవ్వాల్సినవి ఇవ్వక పోవడం... కనీసం అప్పులు తీసుకునేందుకు కూడా అవకాశం ఇవ్వకపోవడం వల్లనే జీతాలు కూడా సక్రమంగా చెల్లించలేక పోతున్నామని ఆర్థిక మంత్రి హరీష్ రావు తరచూ చెబుతూంటారు. కేంద్రం తీరుపై తెలంగాణ సీఎం కేసీఆర్ కేంద్రంపై తీవ్ర అగరహం వ్యక్తం చేస్తూ వస్తున్నారు. ప్రత్యేక అసెంబ్లీ పెట్టి చర్చించాలనుకున్నారు. డిసెంబర్లో వారం రోజుల పాటు సమావేశాలు నిర్వహించాల నుకున్నా ఆగిపోయారు. కానీ ఇప్పుడు పెట్టాల్సిన అవసరం లేకుండా పోయిందనుకోవచ్చు. ఎందుకంటే.. తెలంగాణ అడిగిన దాని కన్నా ఎక్కువరుణాలకు అనుమతిలభించింది తెలంగాణ ప్రభుత్వానికి చివరి మూడు నెలల్లో కేంద్రం అడిగిన దాని కన్నా ఎక్కువగానే రుణ పరిమితి మంజూరు చేసింది. ఓపెన్ మార్కెట్ బారోయింగ్స్ ఖాతాలో జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలల్లో రూ. 6,572 కోట్లు కావాలని కేంద్రానికి తెలంగాణ సర్కార్ ప్రతిపాదన పెట్టింది. అయితే కేంద్ర ప్రభుత్వం మాత్రం రూ. 9,572 కోట్లకు అనుమతి ఇస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. ఓ రకంగా ఆర్థిక సమస్యల్లో ఉన్న తెలంగాణ సర్కార్ కు ఈ అప్పు ఊరట కలిగిస్తుది. అయితే ఇంత కాలం అడిగిన దాన్ని కూడా ఇవ్వని కేంద్రం... ఇప్పుడు అడగకుండానే దాదాపుగా మూడు వేల కోట్ల అప్పు ఎందుకిచ్చింది ? తెలంగాణ సర్కార్ చేస్తున్న ఆరోపణలతో వెనక్కి తగ్గిందా ? 2022-23 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం రూ.53,970 కోట్ల రుణాలు తీసుకోవాలని లక్ష్యంగా బడ్జెట్ ప్రతిపాదనల్లో పెట్టుకుంది. అయితే కేంద్ర ప్రభుత్వం మాత్రం మొదటి నుంచి తెలంగాణ అప్పులపై ఆంక్షలు విధించింది. గతంలో కార్పొరేషన్ల పేరుతో తీసుకున్న రుణాలను కూడా కలపడంతో చివరికి అప్పుల పరిమితి తగ్గిపోయింది. మొత్తంగా ఈ ఆర్థిక సంవత్సరం మొత్తం రాష్ట్రానికి రూ.39,450 కోట్ల అప్పులు చేసుకునే అవకాశం ఉందని గతంలో కేంద్రం నుంచి సమాచారం వచ్చింది. ఇప్పటివరకు రూ.28,424.88 కోట్ల అప్పులు తీసుకున్నారు. కేంద్రం పెట్టిన పరిమితి మేరకు ఇంకా కేవలం రూ.6,572 కోట్ల అప్పు తీసుకునేందుకు చాన్స్ ఉంది. దీన్నే తెలంగాణ సర్కార్ ఇండెంట్ పెట్టింది. కానీ ఇప్పుడు అనూహ్యంగా మరో మూడు వేల కోట్ల వరకూ ఎక్కువ అప్పు తీసుకోవడానికి పర్మిషన్ ఇచ్చింది. తాము అప్పులు చేస్తోంది ఉచిత పథకాలకు పంచడానికి కాదని.. సంపద పెంచడానికేనని కతెలంగాణ ప్రభుత్వం చెబుతోంది. ఆ ప్రకారం మూలధన వ్యయం లెక్కలను కూడా చూపిస్తోంది. రాష్ట్ర సంపదను పెంచి తెలంగాణను బలమైన ఆర్థిక శక్తిగా తెలంగాణను నిలుపుతున్నామని చెబుతున్నారు. ఫలితంగా 2014-15వ ఆర్థిక సంవత్సరంలో రూ.11,583 కోట్లుగా ఉన్న రాష్ట్ర మూలధన వ్యయం 2021-22లో రూ.61,343 కోట్లకు చేరింది. అంటే, గత ఎనిమిదేళ్లలో తెలంగాణ మూలధన వ్యయం ఐదున్నర రెట్లు పెరిగిందని తెలంగాణ ప్రభుత్వం వాదిస్తోంది. అయితే కేంద్రం చెప్పిన అనేక సంస్కరణలను తెలంగాణ ఆమోదించలేదు. కరెంట్ మీటర్లు పెట్టడం.. మున్సిపాలిటీల్లో ఆస్తిపన్నును ప్రతీ ఏడాది పెంచడం వంటి సంస్కరణలు అమలు చేయకపోవడం వల్ల అప్పుల పరిమితిని తగ్గుతూ వస్తోంది. కారణం ఏదైనా అనేక ఆర్థిక సమస్యల్లో ఉన్న తెలంగాణ ప్రభుత్వానికి ... కేంద్రం కొత్తగా ఇచ్చిన అనుమతి... మాత్రం ఊరట నిచ్చేదే. ఇది రాజకీయ పరిమామాలతో జరిగిందా లేదా అన్నది మాత్రం క్లారిటీ లేదు. కానీ ఇంత కాలం ఆపడం వల్ల తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా ఇబ్బంది పడింది.

# ఫ్లైట్‌లో ఆల్కహాల్ బ్యాన్ ?

ఢిల్లీ: విమానాల్లో ఆల్కహాల్ సర్వ్ చేయాలా వద్దా అనే అంశంపై సర్వే జరిగింది. ఎయిర్ ఇండియాలో ఓ వ్యక్తి మహిళపై యూరినేట్ చేసిన ఘటన దేశవ్యాప్తంగా సంచలనమైంది. మొత్తానికి ఆ నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. అయితే...ఈ క్రమంలోనే ఓ కొత్త చర్చ తెరపైకి వచ్చింది. విమానాల్లో డ్రింక్స్‌ని సర్వ్ చేయొచ్చా లేదా అన్న ఆలోచనలో పడ్డాయి యాజమాన్యాలు. దీనిపైనే సర్వే చేయగా...ఓ ఆసక్తికర విషయం వెల్లడైంది. దాదాపు 48% మంది ప్రయాణికులు విమానాల్లో మద్యం ఇవ్వడాన్ని నిషేధించాలని డిమాండ్ చేశారు. 89% మంది మాత్రం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పక్కా సెక్యూరిటీ కల్పించాలని అడిగారు. కమ్యూనిటీ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఈ సర్వే చేపట్టింది. మద్యం సేవించి విమానం ఎక్కకుండా ముందుగానే ప్రయాణికుల నుంచి అండర్‌టేక్ తీసుకోవాలని 50% మంది అభిప్రాయం వెల్లడించారు. ఇక...వెంట తెచ్చుకున్న ఆల్కహాల్‌ను విమానంలో తాగకుండా ఆంక్షలు విధించాలని 32% మంది కోరారు. మరో 40% మంది ఆసక్తికర విషయం చెప్పారు. విమానంఎక్కే ముందే బ్రీత్ అనలైజర్‌తో టెస్ట్ చేసి...ఆ రిజల్ట్ ఆధారంగా విమానం ఎక్కాలా వద్దా అన్నది తేల్చాలని చెప్పారు. గతేడాది నవంబర్, డిసెంబర్ నెలల్లో వరుసగా విమానాల్లో ఇబ్బందికర ఘటనలు జరిగాయి. మద్యం మత్తులో కొందరు అనుచితంగా ప్రవర్తించడం వల్ల తోటి ప్రయాణికులు అసహనం వ్యక్తం చేశారు. ప్రయాణికుల సేఫ్టీపైనా నిరసనలు వ్యక్తమైన నేపథ్యంలో..ఈ సర్వే ఆసక్తికర విషయాలు వెల్లడించింది.ఎయిర్ ఇండియా ఫ్లైట్‌లో మహిళపై యూరినేట్ చేసిన నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. శుక్రవారం రాత్రి ఢిల్లీ పోలీసులు బెంగళూరులో శంకర్ శేఖర్ మిశ్రాను అదుపులోకి తీసుకున్నారు. గతేడాది నవంబర్ 26న ఈ ఘటన జరగ్గా...అప్పటి నుంచి పరారీలో ఉన్నాడు. లుకౌట్ నోటీసులు జారీ చేసిన పోలీసులు...ఎట్టకేలకు బెంగళూరులో నిందితుడిని గుర్తించి అరెస్ట్ చేశారు. బెంగళూరులో ఉన్నాడన్న ప్రాథమిక సమాచారం ఆధారంగా...ఢిల్లీ పోలీసులు ప్రత్యేకంగా ఓ టీమ్‌ని అక్కడికి పంపించారు. ఫోన్ స్విచ్ఛాఫ్ చేసుకున్నప్పటికీ..సోషల్ మీడియా అకౌంట్స్ యాక్టివ్‌గా ఉన్నాయి. వీటి ద్వారానే పోలీసులు నిందితుడిని ట్రాక్ చేశారు. ఒకే ప్లేస్‌లో ఉండటంతో పాటు క్రెడిట్ కార్డ్ కూడా వినియోగించినట్టు విచారణలో తేలింది. నిజానికి...శంకర్ శేఖర్ శర్మ బాధితురాలితో మాట్లాడాడు. పరిహారం కింద రూ.15,000 కూడా చెల్లించాడు. కంప్లెయింట్ వెనక్కి తీసుకోవాలని కోరాడు. అయితే...బాధితురాలి కూతురు మాత్రం ఇది అంగీకరించలేదు. డబ్బు తిరిగి ఇచ్చేసింది. అప్పటి నుంచి మళ్లీ కేసు మొదటికి వచ్చింది. అమెరికాలోని వెల్స్‌ఫార్గో కంపెనీలో పని చేస్తున్న శంకర్ శర్మను ఆ సంస్థ విధుల నుంచి తొలగించింది. ఇలా ప్రవర్తించే వారికి తమ కంపెనీలో చోటు ఇవ్వలేమని, క్రెడిబిలిటీ కోల్పోలేమని స్పష్టం చేసింది యాజమాన్యం.

## బిజెపి, కాంగ్రెస్ మధ్య హోరాహోరీ పోటీ

బెంగళూరు, జనవరి9 :కర్ణాటకలో వచ్చే ఏప్రిల్/మే నెలలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి, కాంగ్రెస్ మధ్య హోరాహోరీ పోటీ ఉంటుందని పీపుల్స్ పల్స్ రీసెర్చ్ సంస్థ నిర్వహించిన ఫస్ట్ ట్రాకర్ పోల్ సర్వేలో వెల్లడయ్యింది. ఒక వెబ్‌సైట్ కోసం పీపుల్స్‌పల్స్ సిస్రో తో కలిసి తాజాగా నిర్వహించిన సర్వేలో రాష్ట్రంలోని సంపూర్ణ మెజారిటీ ఏ పార్టీ సాధించే అవకాశం లేదని తేలింది. అయితే అత్యధిక స్థానాలలో కాంగ్రెస్ విజయం సాధించే అవకాశం ఉందని పేర్కొంది. అయితే ఏ పార్టీ కూడా అధికారం చేపట్టేందుకు అవసరమైన మ్యాజిక్ ఫిగర్ ను చేరుకునే అవకాశాలు లేవని కూడా పీపుల్స్ పల్స్ సర్వే లో వెల్లడైంది.పీపుల్స్‌పల్స్ మొదటి ట్రాకర్ పోల్ ను గత ఏడాది డిసెంబర్ 22 నుండి 31 వరకు నిర్వహించారు. పది రోజుల పాటు జరిగిన ఈ సర్వే వివరాలను సంస్థ విడుదల చేసింది. ఎన్నికల లోపు మరో రెండు విడతల్లో రాష్ట్రంలో ఈ సర్వే చేయనున్నట్లు పేర్కొంది. కర్ణాటకలో గత మూడున్నర దశబ్దాలుగా అధికారంలో ఉన్న ఏ పార్టీ కూడా వరుసగా రెండో సారి విజయం సాధించిన చరిత్ర లేదు. దక్షిణ భారత దేశంలో కర్ణాటక రాష్ట్రంలో మాత్రమే ప్రస్తుతం అధికారంలో ఉన్న బిజెపి, ఇక్కడ అధికారం నిలుపుకోవడానికి తీవ్రంగా కృషి చేస్తోంది. 2022లో ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో వరుసగా రెండోసారి తామే అధికారంలోకి వచ్చినట్టు ఇక్కడ కూడా పట్టు సాధించి, తిరిగి అధికారం నిలుపుకుంటామని బీజేపీ చెబుతోంది. మరోవైపు, హిమాచల్ ప్రదేశ్‌లో అధికార మార్పు సంప్రదాయం కొనసాగినట్లే ఇక్కడ కూడా అధికార పార్టీ పరాజయం పాలయ్యి, తాము అధికారంలోకి వస్తామని కాంగ్రెస్, జేడి(ఎస్)లు ధీమాతో ఉన్నాయి.పీపుల్స్ పల్స్-సిస్రో నిర్వహించిన మొదటి ట్రాకర్ పోల్ సర్వే ప్రకారం 224 అసెంబ్లీ స్థానాల్లో 101 స్థానాలు (ప్లస్/మైనస్ 9 స్థానాలు) సాధించి కాంగ్రెస్ అతిపెద్ద పార్టీగా అవతరించనుంది. అధికార బీజేపీ 91 స్థానాలకు (ప్లస్/మైనస్ 7 స్థానాలు) పరిమితమవుతుందని, జేడి (ఎస్) 29 (ప్లస్/మైనస్ 5 స్థానాలు), ఇతరులు మూడు స్థానాలు సాధించవచ్చని ట్రాకర్‌పోల్‌లో తేలింది. ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మ్యాజిక్ ఫిగర్ 113 ను ఏ పార్టీ సాధించలేదు.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేద్కర్
BUSINESS v/s SOCIAL ENGINEERING
20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి
BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు
SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.
స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది
అంబేద్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం
అంబేద్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది
మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేద్కర్
జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

ప్రజాపాలన

సంపాదకీయం

మంగళవారం 10, జనవరి 2023

## జస్టిస్ నాగరత్న భిన్నాభిప్రాయ తీర్పు విషయమేమిటి?

నోట్లరద్దుపై న్యాయ పోరాటంలో సంపూర్ణ విజయం నరేంద్ర మోదీ ప్రభుత్వానికే దక్కిందనడంలో సందేహం లేదు. సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం 4:1 మెజారిటీ తీర్పుతో పిటీషనర్ల సమస్త వాదనలను తిరస్కరించింది. దేశ సర్వోన్నత న్యాయస్థానం నోట్ల రద్దు చట్టబద్ధతను ప్రకటించిన తరువాత కోర్టు నిర్ణయాలు అన్నిటికీ దేశ పౌరులు వాటికి కట్టుబడి ఉండాలి. ఇది తప్పనిసరి. మరి జస్టిస్ నాగరత్న భిన్నాభిప్రాయ తీర్పు విషయమేమిటి? 'చట్ట ఆలోచనా మగ్నత స్ఫూర్తికి, భావి తరాల వివేకానికి' ఆ విభిన్న తీర్పు నివేదితమయింది. నోట్ల రద్దును వ్యతిరేకిస్తున్న పిటీషన్ల విచారణకు ఆరు కీలక అంశాలపై సుప్రీంకోర్టు ఎలాంటి అభిప్రాయాలను వ్యక్తం చేసింది? (1) అన్ని సిరీస్‌ల నోట్లను రద్దు చేసేందుకై ఆర్బీఐ (భారతీయ రిజర్వ్ బ్యాంకు) చట్టంలోని సెక్షన్ 26 సబ్ సెక్షన్ (2) కింద ప్రభుత్వానికి పూర్తి అధికారమున్నది.

(2) ఆర్బీఐ చట్టంలోని సెక్షన్ 26, సబ్-సెక్షన్ (2) న్యాయమైనదే. అధికారాల దుర్వినియోగం పేరిట ఆ చట్టాన్ని కొట్టివేయడానికి వీలులేదు.

(3) ప్రస్తుత సందర్భంలో అనుసరించిన నోట్ల రద్దు నిర్ణాయక ప్రక్రియ లోపభూయిష్టమైనది కాదు. (4) అభ్యంతరకరమైన నోట్ల రద్దు నిష్పత్తి పరీక్షలో నెగ్గింది. (5) రద్దయిన కరెన్సీ నోట్ల మార్పిడికి నిర్దేశించిన గడువు హేతుయక్తంగా ఉన్నది. (6) నిర్ణీత గడువు అనంతరం రద్దయిన నోట్ల మార్పిడిని అనుమతించే అధికారం ఆర్బీఐకి లేదు.

న్యాయసూక్ష్మాంశాలను పక్కన పెడితే 1, 3 అంశాలపై సుప్రీంకోర్టు అభిప్రాయాలు ఆసక్తికరమైనవి. నోట్ల రద్దు విషయంలో కేంద్ర ప్రభుత్వానికి గల అధికారాలు పార్లమెంటు అధికారాలకు సమానమైనవని అభిప్రాయపడుతూ అయితే రిజర్వ్ బ్యాంకు సిఫారసుల మేరకు నిర్ణయం తీసుకోవాలని రాజ్యాంగ ధర్మాసనం స్పష్టం చేసింది. నోట్ల రద్దు నిర్ణాయక ప్రక్రియకు సంబంధించి, ఆర్బీఐ సెంట్రల్ బోర్డు ప్రాసంగిక అంశాలన్నిటినీ పరిగణనలోకి తీసుకున్నదని, అలాగే కేంద్ర ప్రభుత్వమూ ఉపయుక్తమైన అంశాలను పూర్తిగా పరిశీలించిందని సుప్రీంకోర్టు పేర్కొంది. మరికొన్ని ఆసక్తిదాయకమైన వ్యాఖ్యలు కూడా సుప్రీంకోర్టు చేసింది. నోట్ల రద్దు లక్ష్యాలు నెరవేరాయా లేదా అన్న ప్రశ్నకు ఈ విషయాన్ని నిర్ధారించేందుకు అవసరమైన ప్రత్యేక నైపుణ్యాలు కోర్టుకు లేవని రాజ్యాంగ ధర్మాసనం స్పష్టం చేసింది నోట్ల రద్దు నిర్ణయంతో ప్రజలు ఎదుర్కొన్న కష్ట నష్టాలకు సంబంధించి, కొంత మంది పౌరులు ఇక్కట్ల పాలయ్యారన్న కారణంగా ఆ చర్యను చట్ట విరుద్ధమైనదిగా ప్రకటించలేమని స్పష్టం చేసింది. మొత్తం మీద చట్ట సంబంధిత సమస్యలు అన్నిటిలోనూ ప్రభుత్వానికి అనుకూలంగా సుప్రీంకోర్టు నిర్ణయాలు తీసుకున్నది. చట్ట సంబంధిత ప్రశ్నలకు సుప్రీంకోర్టు విస్పష్టమైన సమాధానాలు ఇచ్చినప్పటికీ రాజకీయ, ఆర్థిక దృష్టి కోణాల నుంచి నోట్ల రద్దుపై చర్చ ప్రారంభం కానున్నది. మూడు జాతీయ దినపత్రికలు తమ సంపాదకీయాలలో ఆ అంశాలను పేర్కొన్నాయి. నోట్ల రద్దు మొదటిసారి జరిగింది 2016లో కాదు. 1946లో ఒకసారి, 1978లో మరొకసారి పెద్ద నోట్ల రద్దు జరిగింది. ఆ రెండు సందర్భాలలోనూ తొలుత ఆర్డినెన్స్ జారీ చేసి, ఆ తరువాత దాని స్థానంలో చట్టాన్ని తీసుకువచ్చారు. పార్లమెంటు తన సంపూర్ణాధికారాన్ని వినియోగించి పెద్ద నోట్లను రద్దు చేసింది. రెండు సందర్భాలలోనూ నాటి ఆర్బీఐ గవర్నర్ నోట్ల రద్దును సమర్థించలేదు. దీంతో చట్టాన్ని తీసుకురావడం అనివార్యమయింది. పార్లమెంటులో మెజారిటీ ఉన్న నాటి ప్రభుత్వాలు సంబంధిత చట్టాన్ని సులువుగానే తీసుకువచ్చాయి. ఆ రెండు సందర్భాలలోనూ ప్రజలకు ఎదురయిన కష్ట నష్టాలు చాలా కనీస స్థాయిలో మాత్రమే ఉన్నాయి. ఏమైనా ఆ నోట్ల రద్దు నిర్ణయాల మంచి, చెడు ఫలితాలకు పార్లమెంటేరియన్లదే బాధ్యత. తమ బాధ్యతను వారు అంగీకరించారు కూడా. 1946లోనూ, 1978లోనూ నోట్ల రద్దుపై పార్లమెంటులో సమగ్ర చర్చ జరిగింది. చర్చలో ప్రస్తావితమైన అంశాలు అన్నిటినీ పరిగణనలోకి తీసుకుని అంతిమంగా నోట్ల రద్దుకు ఉద్దేశించిన బిల్లులను ఆమోదించారు. మరి నవంబర్ 8, 2016న జరిగిన నోట్ల రద్దుకు ఇది వర్తిస్తుందా? కార్యనిర్వాహక వర్గం తన అధికారాలతో తీసుకున్న నిర్ణయమది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంలో పార్లమెంటుకు ఎటువంటి పాత్ర లేదు. తార్కికంగా చూస్తే, మోదీ సర్కార్ నోట్ల రద్దు ప్రకటిత లక్ష్యాలు నెరవేరకపోవడానికి గానీ, దేశ ప్రజల ఆర్థిక కార్యకలాపాలపై ఆ నిర్ణయ పర్యవసానాలకు గానీ ప్రజాప్రతినిధులను ఏ విధంగానూ తప్పుపట్టడానికి వీలు లేదు. దేశంలో చెలామణీలో ఉన్న నగదు 2016లో రూ. 17.2 లక్షల కోట్ల నుంచి 2022లో రూ. 32 లక్షల కోట్లకు పెరిగింది. ఆదాయపు పన్ను శాఖ, ఇంకా వివిధ దర్యాప్తు సంస్థలు తరచు 'నల్లధనం' (లేదా లెక్కకు రాని నగదు)ను భారీ మొత్తాల్లో పట్టుకుంటున్నారు. నకిలీ నగదు నోట్లను కూడా రోజూ పట్టుకుంటూనే ఉన్నారు. కొత్తగా జారీ చేసిన రూ. 500, రూ. 2000 నోట్ల నకిలీలు కూడా పెద్ద ఎత్తున చెలామణీలో ఉన్నట్టు అధికారిక వర్గాలే వెల్లడిస్తున్నాయి. ఉగ్రవాద కార్యకలాపాలు అంతమయ్యాయా? లేదు. ఉగ్రవాదులు పాల్పడుతున్న హత్యాకాండ గురించి లేదా వివిధ ఎన్‌కౌంటర్లలో ఉగ్రవాదులను భద్రతాదళాలు కాల్చివేయడం గురించి ఏ రోజూ వార్తలు వస్తూనే ఉన్నాయి కదా. ఉగ్రవాద బృందాలకు అవసరమైన ఆర్థిక వనరులు యథేచ్ఛగా సమకూరుతూనే ఉన్నాయి. ఎన్ఎమ్ఎఫ్‌టి (నో మనీ ఫర్ టెర్రర్)పై మినిస్టీరియల్ కాన్ఫరెన్స్‌కు ఒక శాశ్వత సచివాలయాన్ని భారత్‌లో ఏర్పాటు చేసేందుకు భారత ప్రభుత్వం సంసిద్ధత వ్యక్తం చేసింది. మరి నోట్ల రద్దు లక్ష్యాలలో ఏవి నెరవేరినట్టు? ఏవీ నెరవేరలేదు. అవును, ఏవీ నెరవేరలేదు. ఇది స్పష్టం. పార్లమెంటు ఈ వైఫల్యాలపై చర్చ జరిపి తీరాలి. సర్వోత్కృష్ట ప్రాధాన్యమున్న మరో ప్రశ్నను కూడా ప్రస్తావించి తీరాలి. ప్రభుత్వ కార్యనిర్వాహక అధికారాలు, పార్లమెంటు శాసననిర్మాణ అధికారాలకు సమానమైనవేనా? ఆర్బీఐ చట్టం సెక్షన్ 26, సబ్ సెక్షన్ (2) విషయంలో ప్రభుత్వానికి అనుకూలంగా సుప్రీంకోర్టు నిర్ణయం తీసుకున్నది. మరి ఇతర చట్టాల విషయంలో కూడా ఇదే ప్రశ్న తలెత్తితే సమాధానం కూడా అదే విధంగా ఉంటుందా? చాలా ముఖ్యమైన ఈ ప్రశ్నపై పార్లమెంటు చర్చించి తీరాలి. నోట్ల రద్దు వివేకవంతమైన చర్యేనా? దీని మంచి చెడ్డల గురించి తర్కించేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. అలాగే ఆర్థిక పర్యవసానాలు నోట్ల రద్దు ప్రకటిత లక్ష్యాలకు అనుగుణంగా ఉన్నాయా? అన్న విషయమై కూడా రాజ్యాంగ ధర్మాసనం వైఖరి ప్రభుత్వానికి ఇబ్బంది కలిగించేది కాదు. ప్రజలు ముఖ్యంగా స్వల్పాదాయాల వారు, మధ్యతరగతి కుటుంబాలు ఎదుర్కొన్న కష్ట నష్టాల విషయంలో కోర్టు వైఖరి ఏమిటో ఇప్పటికే పేర్కొన్నాను. సామాన్య ప్రజలకు ఆసక్తిదాయకమైన ఈ అంశాలపై సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం చాలా సంయమన వైఖరి వహించింది.

# పాకిస్థాన్ పాలిట భస్మాసురులు




అరబిక్ (అరబ్బి)లో తాలిబ్ అంటే విద్యార్థి. పష్తూన్ తెగకు చెందిన ముల్లా మహమ్మద్ ఒమర్ (ఒంటికన్ను ఒమర్) 1989లో పాకిస్థాన్‌లోని మదర్సా విద్యార్థులతో ఈ మిలిటెంట్ గ్రూపును స్థాపించాడు. దీనితోపాటు.. అందులో ఒక భాగమైన హక్కానీ నెట్‌వర్క్ బలోపేతం కావడానికి దోహదపడ్డ 'హక్కానీ యూనివర్సిటీ' కూడా పాక్ గడ్డపైనే ఉంది. పాలుపోసి పెంచిన పాకిస్థాన్‌పైనే ఇప్పుడు తాలిబాన్ బుసలు కొడుతోంది. మూడుదశాబ్దాల క్రితం అఫ్ఘానిస్థాన్‌ను హస్తగతం చేసుకోవడానికి తాలిబాన్లు పకడ్బందీ వ్యూహంతో ముందుకు సాగారు. ముల్లా ఒమర్ తొలుత అఫ్ఘానిస్థాన్ నుంచి సోవియట్లను తరిమేయడమే లక్ష్యంగా పనిచేశాడు. ఆ తర్వాత ప్రభుత్వంపై పౌర యుద్ధాన్ని ప్రారంభించాడు. 1996కల్లా కాందహార్ మొదలు.. రాజధాని కాబూల్ దాకా తన ఆధీనంలోకి తెచ్చుకున్నాడు. షరియత్ చట్టాలను కఠినంగా అమలు చేశాడు. అమెరికా ట్విన్‌టవర్స్ (9/11)పై దాడిలో కీలక సూత్రధారి, అల్-ఖాయిదా ఉగ్రవాది ఒసామా బిన్ లాడెన్‌కు ఆశ్రయం ఇవ్వడంతో అమెరికా, బ్రిటన్, నాటో దళాలు తాలిబాన్లపై యుద్ధం ప్రకటించి, అధికారంనుంచి తరిమికొట్టాయి. రెండు దశాబ్దాల తర్వాత, 2021 ఆగస్టు 15న తాలిబాన్లు మళ్లీ అఫ్ఘాన్‌ను కైవసం చేసుకున్నారు, తిరిగి షరియత్ చట్టాలను అమలు చేస్తున్నారు. అఫ్ఘానిస్థాన్ తాలిబాన్ల వశమవ్వగానే, తొలుత మద్దతు ప్రకటించింది చైనా, పాకిస్థానే. అప్పటి పాక్ ప్రధాని తాలిబాన్ల విజయంపై ప్రశంసలు కురిపించారు. అమెరికా తన సైనికులను ఉపసంహరించుకున్నందుకు అధ్యక్షుడు జో బైడెన్‌ను అభినందించారు. 'బానిసత్వ సంకెళ్లు తెంచుకున్న తాలిబాన్లు అఫ్ఘానిస్థాన్‌ను స్వాధీనం చేసుకున్నారు. అగ్రరాజ్యాలు ఆంగ్ల మాధ్యమంలో బోధనతో పాశ్చాత్య సంస్కృతిని అంటగట్టి.. బానిసత్వం కంటే అధ్వాన పరిస్థితుల్లోకి నెట్టేస్తున్న తరుణంలో ఆ సంకెళ్లను తెంచుకోవడం చాలా కష్టం. కానీ, అఫ్ఘానిస్థాన్‌లో తాలిబన్లు దాన్ని అధిగమించారు' అని ప్రశంసించారు. ఓ దశలో ప్రభుత్వ ఏర్పాటులో సంప్రదాయ తాలిబాన్లు, హక్కానీ నెట్‌వర్క్ మధ్య విభేదాలు తలెత్తితే అప్పటి పాక్ ఐఎస్ఐ చీఫ్ హమీద్ ఫయాజ్ ఆగమేఘాల మీద కాబూల్ వెళ్లి మధ్యవర్తిత్వం వహించి సమస్య పరిష్కరించారు. అప్పట్లో తాలిబాన్లు పాకిస్థాన్ తమకు రెండో ఇల్లు వంటిదని ప్రకటిస్తే.. పాక్ సర్కారు ఉబ్బితబ్బిబైపోయింది. ఇప్పుడు తాలిబాన్లు అఫ్ఘానిస్థాన్‌లో అనుసరించిన వ్యూహాన్నే పాకిస్థాన్‌లోనూ అమలు చేస్తున్నారు. పాకిస్థాన్ తాలిబాన్లు అత్యంత కీలక ప్రాంతాలైన ఖైబర్ పఖ్తున్‌ఖ్వా, బలూచిస్థాన్‌లలో పాగా వేసి, సైన్యం, పోలీసులే టార్గెట్‌గా దాడులు చేస్తున్నారు. పంజాబ్ ప్రావిన్సులోనూ ఇద్దరు నిఘా అధికారులను చంపారు. చిన్నా చితకా ఉగ్ర సంస్థలను తమలో కలుపుకొంటున్నారు. వాయువ్య పాకిస్థాన్‌లో టీటీపీకి చెప్పుకోదగ్గపట్టుంది. అక్కడున్న ఇస్లామిక్ స్టేట్ (డాయిష్), బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ)లను టీటీపీ విలీనం చేసుకున్నట్లు పాక్ నిఘా సంస్థలు అంటున్నాయి. చిన్నాచితకా మిలిటెంట్, వేర్పాటువాద, ఉగ్ర సంస్థలనూ కలిపేసుకొనే దిశగా టీటీపీ కదులుతోంది. స్థానిక యువతను పెద్ద సంఖ్యలో నియమించుకుంటున్నారు. ఇలా క్రమ పద్ధతిలో పాక్ వాయవ్య ప్రాంతంనుంచి ఇతర ప్రాంతాలకూ వారు తమ సామ్రాజ్యాన్ని విస్తరిస్తారని అఫ్ఘానిస్థాన్ అనుభవాలు చెబుతున్నాయి. అమెరికా-నాటో దళాలు అఫ్ఘానిస్థాన్‌ను వీడినప్పుడు వదిలి వెళ్లిన అధునాతన ఆయుధాలే ఇప్పుడు అఫ్ఘాన్లకు, టీటీపీకి బలం. వాటి విలువ 85 బిలియన డాలర్లకుపైనే. వీటికి తోడు నాటో దళాలకు చెందిన 22వేల వాహనాలు అఫ్ఘాన్‌లోనే ఉన్నాయి. అమెరికా దాదాపు 64 వేల మెషీన్‌గన్లను వదిలి వెళ్లింది. ఎం-16, ఎం-4, ఏకే-47 రకానికి చెందిన మరో మూడున్నర లక్షల ఆయుధాలు కూడా అఫ్ఘానిస్థాన్‌లోనే ఉన్నాయి. లక్షన్నర అధునాతన కమ్యూనికేషన్ సెట్లను నాటో దళాలు వదిలిపెట్టాయి. అమెరికా, -నాటో వదిలిన ఆయుధాలకు విడిభాగాలను అఫ్ఘాన్‌కు సరఫరా చేసింది కూడా పాకిస్థానే. అప్పట్లో కొన్ని తుపాకులు పాక్‌కు రవాణా అయ్యాయనే వార్తలు వచ్చినప్పుడు అవి భారత్‌కు వ్యతిరేకంగా పనిచేసే ఉగ్రశక్తుల కోసమేనని అంతా భావించారు. కానీ, అవి ప్రధానంగా టీటీపీకి అందినట్లు గత ఏడాది నవంబరు నుంచి పాక్‌లో జరుగుతున్న దాడులు స్పష్టం చేస్తున్నాయి. అధునాతన రాకెట్ లాంచర్లు, తుపాకులతో పాక్ సైన్యంపై టీటీపీ దాడులు జరుపుతోంది. టీటీపీ విషయంలో పాకిస్థాన్ ప్రస్తుతం మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తున్నది. ప్రధాని షహబాజ్ షరీఫ్, విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో తాలిబాన్లను కఠినంగా అణిచివేస్తామని చెబుతుంటే, నిన్నమొన్నటి వరకు అఫ్ఘాన్‌పై సర్జికల్ దాడులకు సిద్ధమని ప్రకటించిన అంతర్గత వ్యవహారాల మంత్రి సనాఉల్లా మాత్రం టీటీపీతో చర్చలకు సిద్ధమంటున్నారు. తమ గడ్డపై పోరుకు పాక్ సిద్ధపడితే.. 1971 యుద్ధంలో భారత్ ముందు మోకరిల్లిన పరిస్థితే పాకిస్థాన్‌కు ఎదురవుతుందంటూ తాలిబాన్లు ట్వీట్ చేశారు. టీటీపీ తన క్యాబినెట్‌ను ప్రకటించగానే, అగ్రరాజ్యం అమెరికా తమకు పాక్ మిత్రదేశమని పునరుద్ఘాటించింది.

సరిహద్దు భద్రతకు 15 మిలియన్ డాలర్లను ప్రకటించింది. ఉక్రెయిన్ -రష్యా యుద్ధం విషయంలో అమెరికాది తెరవెనక పాత్రే అని తేలినస్థితిలో, మిత్రదేశం చైనాకు ఇప్పుడు పాక్ కంటే అఫ్ఘానే ఎక్కువైన నేపథ్యంలో తాలిబాన్లపై పోరుకు పాక్ సిద్ధపడుతుందా? అన్నది ప్రశ్న. ఆర్థిక సమస్యలతో విదేశాల్లో ఉన్న స్థిరాస్తులను కూడా అమ్ముకుంటున్న పాకిస్థాన్ ఈ కొత్త విపత్తును ఎలా ఎదుర్కొంటుందో చూడాలి.

# అంబేద్కర్ జీవన చిత్రం భారతీయ చిహ్నం

డా.బి.ఆర్.అంబేద్కర్ ఒక గొప్ప చారిత్రక పురుషుడు. ఆయన పుట్టకముందటి భారతదేశం వేరు. ఆయన పుట్టిన తరువాత భారతదేశం వేరు. ఈ భారతదేశ స్వరూప స్వభావాలు మార్చిన మహోన్నతమైనటువంటి వ్యక్తిత్వం ఆయనది. భారతదేశం యొక్క స్వరూప స్వభావాలు ఆయన ఆలోచనతో మారిపోయాయి. అంటరాని ప్రజల జీవన వ్యవస్థల్లో వెలుగు దివ్వెలు వెలిగించిన మేథో సూర్యుడు ఆయన. ఆ మహానుభావుడి 125 అడుగుల స్మృతి వనం కోసం ఆంధ్రప్రదేశ్ మహాసభ గొప్ప పోరాటం నిర్వహించింది. చరిత్రలో కనీ వినీ ఎరుగని బ్లూ మార్చ్‌ని గుంటూరులో పెద్ద ఎత్తున చేయగలిగింది. ఆ పోరాటంతో అప్పటి ప్రభుత్వం దిగి వచ్చి స్మృతి వనం నిర్మాణానికి అంగీకరించింది. ఇప్పటి ప్రభుత్వం ఈ స్మృతి వనాన్ని విజయవాడ నడిబొడ్డులో కట్టాలని నిర్ణయించడం ఒక చారిత్రక సందర్భం. విజయవాడ పి.డబ్ల్యూ.డి. గ్రౌండ్స్‌లో అంబేద్కర్ స్మృతివనం 2023 ఏప్రిల్ 14 కల్లా పూర్తిచేస్తామని ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు మేరుగ నాగార్జున గారు ప్రకటించారు. డా.బి.ఆర్.అంబేద్కర్ 132వ జయంతోత్సవాల సందర్భంగా, ఈ స్మృతివనం రూపకల్పన పూర్తయితే ఆంధ్రప్రదేశ్‌కు ఒక చారిత్రక, సామాజిక, సాంస్కృతికమైన గుర్తింపు వస్తుంది. డా.బి.ఆర్.అంబేద్కర్ మేధావిగా, ఆలోచనా పరుడిగా, ప్రపంచాన్ని మార్చే సూత్రాలు నిర్మించే సామాజికవేత్తగా, తత్వవేత్తగా వంద దేశాలకు పైగా తెలిసిన నామవాచకం ఆయనిది. ఈ 125 అడుగుల విగ్రహం పూర్తైన తర్వాత ప్రపంచవ్యాప్తంగా బుద్ధుడు, అంబేద్కర్ అభిమానులంతా పర్యాటకులుగా వస్తారు. దానివల్ల ప్రపంచ కీర్తి ఆంధ్రప్రదేశ్‌కు వస్తుంది. అంబేద్కర్ లైబ్రరీ ఆ స్మృతి వనంలో నిర్మించడం వల్ల ఆయన గ్రంధాలు, ఆయనపై రాయబడిన గ్రంధాలు, ఆయన పరిశోధించిన గ్రంధాలు ఇవన్నీ పరిశోధకులకు, పాఠకులకు లభ్యమవుతాయి. అంబేద్కర్ రచనల ముద్రణాలయం నిర్మించడం వల్ల అంబేద్కర్ సాహిత్యం నిరంతరంగా ప్రచురించబడి ప్రాథమిక స్కూళ్లకు, హైస్కూళ్లకు, కాలేజీలకు, విశ్వవిద్యాలయాలకు అవి చేర్చబడడం ద్వారా విద్యార్థులలో అంబేద్కర్ మీద అవగాహన పెరిగి లౌకికవాద భావజాలం, కులనిర్మూలనా సిద్ధాంతం విస్తృతమౌతుంది. అంబేద్కర్ స్మృతి



వనంలో డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహంతో పాటు మహాత్మా ఫూలే, పెరియార్ రామస్వామి నాయకర్, నారాయణ గురు, సంత్ రవిదాస్, సాహూ మహారాజ్, జిలకరీ బాయి, రమాబాయి, భీమాబాయి, రాంజీ సత్పాల్, సావిత్రీ బాయి ఫూలే వంటి వారి విగ్రహాలు రూపొందించడం ద్వారా సాంస్కృతిక విప్లవ యోధుల జీవన గాథలు స్మృతి పథంలోకి వస్తాయి. అంబేద్కర్ రీసెర్చ్ సెంటర్‌ను స్మృతి వనంలో రూపొందించడం వల్ల ఎందరో పరిశోధకులు దేశ, విదేశాల వాళ్ళు స్మృతి వనంలో చదువుకునే అవకాశం ఉంటుంది. అంబేద్కర్ స్మృతివనం రూపొందే సమయంలో ఆంధ్రప్రదేశ్ దళిత మహాసభ చంద్రబాబు కాలంలో ఎంతో పోరాటం చేసింది. అది ఇప్పటికి సాకారమైంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కనీసం దానికి 500 కోట్ల రూపాయలు కేటాయిస్తేనే అందులో ఈ ప్రతిపాదించిన అంశాలన్నీ రూపొందవు. ఇప్పటికి 200 కోట్లు కేటాయించినట్లు తెలుస్తున్నది. ఈ నిర్మాణం విస్తృతం చేయాల్సిన అవసరం ఉంది. దీని రూపకల్పనలో ప్రత్యేక అధికారిని కూడా ప్రకటించాల్సిన అవసరం ఉంది. అంబేద్కర్ ప్రపంచ దార్శనికుడు. భారత రాజ్యాంగంలో ప్రజాస్వామ్య, లౌకికవాద, భావజాలాన్ని బౌద్ధ సూత్రాల ద్వారా ప్రతిపాదించిన దార్శనికుడు. డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాలు ఇప్పటికీ ప్రపంచ వ్యాప్తంగా నిర్మించబడు తున్నాయి. లక్నోలో నిర్మించబడిన అంబేద్కర్ పార్క్ ప్రపంచ పర్యాటకులను ఆకర్షించి ఉత్తరప్రదేశ్‌కి ఎంతో ధనాన్ని చేకూరుస్తుంది. ఆగ్రాలోని తాజ్ మహల్‌కు, ఇప్పుడు అయోధ్యలో నిర్మిస్తున్న రామాలయానికి ప్రత్యామ్నాయ భావజాలం అంబేద్కర్ స్మృతి నిర్మాణంలో, వివిధ ప్రదేశాలలోని అంబేద్కర్ పార్క్‌ల్లోనూ ఉంటుంది. మహారాష్ట్ర గవర్నమెంట్ అంబేద్కర్ రచనలు ఇంగ్లీష్‌లోనూ, మరాఠీలోనూ ముద్రించడం వల్ల ప్రపంచఖ్యాతి పొందింది. అంతేగాక ఇంగ్లీష్ ప్రచురణల వల్ల లండన్, అమెరికా వంటి దేశాల లైబ్రరీలకు పుస్తకాలు అందించి ఎంతో కీర్తిని, స్ఫూర్తిని మహారాష్ట్ర ప్రభుత్వం పొందుతుంది. చైనా వారు, జర్మనీ వారు, ఫ్రాన్స్ వారు, ఇంకా ఎన్నో ఇతర దేశాల వారు తమ తమ భాషల్లో అంబేద్కర్ రచనల్ని అనువదింపజేసుకుని అంబేద్కర్ భావాల్ని తమ దేశాల పాలనలో అన్వయించుకుంటున్నారు. డా.బి.ఆర్.అంబేద్కర్ ఆలోచనలు, సిద్ధాంతాలు, తాత్విక భావనలు ఈ రోజు రాష్ట్రానికి, దేశానికి, ప్రపంచానికి ఎంతో అవసరమైనవి. అనుసరణీయమైనవి. ప్రధానంగా అంబేద్కర్ హిందూ కోడ్ బిల్లు వల్ల స్త్రీ విముక్తికి బాటలు వేశారు. డా.బి.ఆర్.అంబేద్కర్ "కులం పునాదుల మీద ఒక జాతిని నిర్మించలేరు. ఒక నీతిని నిర్మించలేరు" అనే వారి భావనలు ప్రజల్లో, విద్యార్థుల్లో, స్త్రీలలో నాటుకోవడం ద్వారా విద్య విజ్ఞానవంతమౌతుంది. ఈ 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం ద్వారా స్త్రీలు తమ విముక్తి దాతను గురించి విస్తృతంగా తెలుసుకుంటారు. దళితులు, బహుజనులు, మైనారిటీలు తమ ఆర్థిక, రాజకీయ, సాంఘిక హక్కులను స్మృతి వనంలో రాయబడిన సూక్తుల ద్వారా తెలుసుకుని చైతన్యవంతులవుతారు. అంబేద్కర్ రూపొందించిన చట్టాలు, వ్యవసాయ విస్తృతికి, ఆర్థికసంపద అభివృద్ధికి, విద్యా ప్రమాణాల ఉన్నతికి, వ్యక్తిత్వ నిర్మాణ దక్షతకి అక్కడ రాయబడిన సూత్రాలు, ధర్మాలు, సూక్తులు ఉపయుక్తమౌతాయి. అంబేద్కర్ స్మృతివనం ఆంధ్ర దేశానికే కాక భారతదేశానికే ఒక మణిదీపం అవుతుంది. దాని నిర్మాణం ఒక చారిత్రక గమనం. ఆంధ్రప్రదేశ్ దళిత మహాసభ తన పోరాట క్రమం నుండి సాధించింది. 1989 ఎస్.సి., ఎస్.టి. ఎట్రాసిటీ ప్రివెన్షన్ ఆక్ట్‌ను కూడా సాధించింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ నిర్మాణాన్ని చేపట్టడం హర్షణీయం.. అలసత్వం లేని అభ్యుదయ ప్రగతి భావంతో ఇది నిర్మించాల్సి ఉంది. అశోకుడు బౌద్ధ స్థూప నిర్మాణాల ద్వారా చరిత్రకు ఊతమిచ్చినట్టే భారతదేశ చరిత్రకు ఈ స్మృతి వనం ఒక చారిత్రక సింబల్ కావడం ఒక చారిత్రక సత్యం. పార్టీలకు, భావజాలాలకు అతీతంగా ఈ స్మృతివనాన్ని ప్రోత్సహించడం అందరి బాధ్యత. కాశీ నుంచి కన్యాకుమారి వరకూ అంబేద్కర్ విగ్రహాల స్ఫూర్తి, చైతన్యం భారతదేశానికి దిక్సూచిగా ఉంది. పార్లమెంట్‌లో ఆయన చిత్రపటం, పార్లమెంట్ ఎదురుగా ఆయన నిలువెత్తు స్ఫూర్తివంతమైన విగ్రహం రాజ్యాంగ నీతిని నిరంతరంగా గుర్తు చేస్తుంది. ఈ స్మృతి వన నిర్మాణంలో మనమందరం భాగస్వాములవుదాం. చరిత్రలో ప్రేమ, కరుణ, ప్రజ్ఞలతోనే ఏ నిర్మాణమైనా జరుగుతుంది.

**డా. కత్తి పద్మారావు**
**దళితోద్యమ నిర్మాత**
**9849741695**

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పేదింటి ఆడబిడ్డలకు ఓ వరం... బూర్గంపాడు మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత





బూర్గంపాడు ( ప్రజా పాలన.) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు తహసిల్దార్ కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పినపాక శాసనసభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీ రేగా కాంతారావు ఆదేశాల మేరకు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన (42) కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు సుమారు (42) లక్షల రూపాయల విలువ గల చెక్కులను బూర్గంపాడు మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా పేదింటి ఆడబిడ్డల కోసం కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాలను సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టారని అన్నారు. ఇప్పటివరకు తెలంగాణలో 10 లక్షల 56వేల 239 పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ప్రభుత్వం అందజేసినట్లు తెలిపారు., పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాల అమలు చేస్తుంది అన్నారు., సీఎం కేసీఆర్ సహాయంతో ఎంతోమంది పేద కుటుంబాలకు పెండ్లి భారం తగ్గిందిని తెలిపారు., ఆడపిల్లలు తల్లిదండ్రులు ఇబ్బంది పడొద్దు అనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ కల్యాణ లక్ష్మి , షాది ముబారక్ పథకాలను ప్రవేశపెట్టారని గత ప్రభుత్వాలు ఇలాంటి సంక్షేమ పథకాలను ఇచ్చింది లేదని, కానీ బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి పేదింటి ఆడపిల్ల పెళ్లికి లక్ష 116 రూపాయలు సహాయం అందించడంతో పాటు బిడ్డకు కానుపయితే కేసీఆర్ కిట్టు పైసా ఖర్చు లేకుండా తల్లిదండ్రుల ను ప్రభుత్వ వాహనం లో ఇంటి వద్ద దింపుతుందని ఇది మా ప్రభుత్వ గొప్పతనం అని వారు అన్నారు., ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్యం లభిస్తుంది అని కూడా ఆమె అన్నారు., సీఎం కేసీఆర్ దేశంలో ఎక్కడ లేనటువంటి అనేక పథకాలు మన రాష్ట్రంలో అమలు చేస్తున్నారని, రైతులకు 24 గంటల ఉచిత కరెంట్, రైతుబంధు, రైతు భీమా వంటి అనేక సంక్షేమ పథకాల అమలు చేస్తున్నారన్నారు.. ఈ కార్యక్రమంలో బూర్గంపాడు తహసిల్దార్ భగవాన్ రెడ్డి, బూర్గంపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పొడియం ముత్యాలమ్మ, బూర్గంపాడు మండల సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, పార్టీ మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జక్కం సుబ్రహ్మణ్యం, సారపాక టౌన్ పార్టీ ప్రెసిడెంట్ కొనకంచి శీను, మండల యువజన విభాగం అధ్యక్షులు గోనెల నాని, మైనార్టీ మండల నాయకులు సోహెల్ పాషా, భూక్య శ్రావణి, పోతునూరి సూరమ్మ, కోదిమే వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పిటిసి భూపల్లి నరసింహారావు, మండల ఉపాధ్యక్షులు మొండెద్దుల వెంకటేశ్వర్ల రెడ్డి, మండల మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ సాదిక్, మండల మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి గుల్ మొహమ్మద్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు సాలయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీను నాయక్, పార్టీ నాయకులు గాదే నర్సిరెడ్డి, చుక్కపల్లి బాలాజీ, బిట్ర సాయిబాబు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పార్టీ సీనియర్ నాయకులు, యువజన విభాగం నాయకులు పాల్గొన్నారు.

## PRTU TS చేవెళ్ల మండల క్యాలెండర్ ఆవిష్కరణ



చేవెళ్ల :(ప్రజాపాలన) చేవెళ్ల మండల కేంద్రం లో PRTU TS చేవెళ్ల మండల శాఖ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. అధ్యక్షులు మాట్లాడుతూ నూతన సంవత్సరం అందరూ సంతోషంగా ఉండాలని అదేవిధంగా PRTU TS బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి గుర్రం చెన్నకేశవరెడ్డి గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారుఈ కార్యక్రమంలో అధ్యక్షులు సత్యయ్య గౌడ్. ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్ఎం. ఈఓ అక్బర్. కళాశాల ప్రిన్సిపాల్ టేనావతి నరసింహారెడ్డి. దయానంద్, నరేందర్. కళాశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి




ప్రజా పాలన కొందుర్గు :- తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన 2వ దశ కంటి వెలుగు కార్యమాన్ని విజయవంతం చేయుటకు మండల సర్పంచ్ లు,ఎంపీటీసీలు, గ్రామ కార్యదర్శులు ఆరోగ్య శాఖ సిబ్బంది తో సమన్వయం చేసుకుని, గ్రామాలలో ఈ కార్యక్రమానికి అవసరమైన సదుపాయాలు కల్పించి,ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరిన వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్ కొందుర్గ్ మండలంలో ఈ నెల 18 తేదీ నుండి ప్రారంభం కాబోయే ఈ కార్యక్రమం మొదటగా కొందుర్గ్ గ్రామంలో 25 రోజుల పాటు ఉంటుంది. కావున గ్రామ ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు ఎంపీడీఓ,లాలయ్య ఎంపీవో , సర్పంచ్ లు శ్రీధర్ రెడ్డి,నర్సింహ రెడ్డి,బాలరాజు, నర్సింలు,పవిత్ర దేవి,శేఖర్,మరియు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలో పూజలు నిర్వహించిన హరి నాయక్



జన్నారం, జనవరి 9, ప్రజాపాలన: మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలోని తపలపూర్ గ్రామంలో శివాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని సోమవారం బిజెపి ఖానాపూర్ అసెంబ్లీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలోనీ పలు కాలనీలో గడప గడపకు వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. కెసిఆర్ బి ఆర్ ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తానని చెప్పి ప్రజలను మోసం చేశారని వయసు పైబడిన మరియు వితంతు అర్హులకు కూడా ఇప్పటివరకు పింఛన్ రాకపోవడం చాలా బాధాకరమన్నారు. కెసిఆర్ ప్రభుత్వ పాలనకు రోజులు దగ్గర పడ్డాయని రాబోయే రోజుల్లో బిజెపి ప్రభుత్వం అధికారం వస్తుందని తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కొమురయ్య, మండల శక్తి కేంద్ర ఇంచార్జ్ బూత్ అధ్యక్షులు బండి రాజన్న, బూత్ అధ్యక్షులు ఏనుగుల రాజేందర్, బూత్ ఉపాధ్యక్షులు చేవులమద్ది చందు, తిమ్మాపూర్ శక్తి కేంద్రం అధ్యక్షులు యుగేందర్, బిజెపి నాయకులు పాదం రాకేష్, చందనగిరి తిరుపతి, గుంటుకు రాజన్న, కాసర్ల రాజన్న, మాటేటి సతీష్, అంబడిపెల్లి సత్తన్న, వేముల నగేష్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి



జన్నారం, జనవరి 9, ప్రజాపాలన: మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన పందెన అశోక్ (25) ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందినట్లు జన్నారం ఎస్ ఐ సతీష్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మృతి చెందిన వ్యక్తికి భార్య పందెన గాంగమనికుమారుడు శివ (2)కుమార్తె సాహితి(5) ఉన్నారు. మృతి చెందినఅశోక్ కూలీ పని కుటుంబాన్ని పోషించుకునేవారన్నారు. మృతి చెందిన వ్యక్తితో పాటు అతని స్నేహితులు వెంకటేష్ ప్రవీణులకు గాయాలవడంతో మంచిర్యాల ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు ఆయన తెలిపారు.

## గుంతలమయమైన బోనకల్ ఫ్లైఓవర్ బ్రిడ్జి





బోనకల్, జనవరి 9 ప్రజా పాలన ప్రతినిధి: మండల కేంద్రంలోని ఫ్లైఓవర్ బ్రిడ్జి ప్రమాదాలకు నిలయంగా మారింది. భారీ వాహనాలు కారణంగా రోడ్డంతా గుంతలమయమై ఇనుప చువ్వలు పైకి తేలాయి. గుంతల్లో నీరు చేరడంతో వాహనదారులు అందులో పడి ప్రమాదాలకు గురవుతు న్నారు. రాత్రి వేళల్లో ఈ ఫ్లై ఓవర్ మీదుగా ప్రయాణిం చాలంటే ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. గుంతలు కనబడ గానే వాహనదారులు సడెన్ బ్రేక్ వేయడం వల్ల వెనుక నుంచి వచ్చే వాహనాలు ఢీకొని ప్రమాదాలు జరుగుతున్నాయి. ఫ్లైఓవర్ బ్రిడ్జిపై కాంక్రీట్ చెదిరి పోయి ఇనుప రాడ్లు పైకి తేలినా అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. నిత్యం వందలాది భారీ వాహనాలు, ట్రక్కులు, కంటేయినర్‌లు, లారీలు బోనకల్ మీదుగా తదితర ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తుంటాయి. వాటితో పాటు నిత్యం కార్లు, ఆటో లు, ద్విచక్ర వాహనాలతో ఫ్లైఓవర్ బ్రిడ్జి రద్దీగా ఉంటుంది. నిర్మించిన ఫ్లైఓవర్ బ్రిడ్జి ప్రస్తుతం పెరిగిన రద్దీకి గుంతల మయమై ప్రమాదాలు చోటు చేసు కుంటున్నాయి. వాహనాల రద్దీ దృష్ట్యా ప్రమాదాలు తగ్గి ట్రాఫిక్ జాం ఏర్పడకుండా ఉంటుందని ప్రజలు కోరుతున్నారు. ఫ్లైఓవర్ బ్రిడ్జిపై ఏర్పడిన గుంతలకు శాశ్వత మరమ్మతు చేయాలని, ప్రమా దాలతోపాటు వాహనాలు పాడవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఫైవ్ ఓవర్ పై గుంతల మయమై తరచూ ప్రమాదాలు....

ఫ్లైఓవర్ బ్రిడ్జిపై ఉన్న గుంతల సమస్యను ఆర్అండ్‌బీ శాఖ దృష్టికి మండల పరిషత్ సమావేశంలో ఆర్ అండ్ బి అధికారులకు ప్రజా ప్రతినిధులు ఎన్నోసార్లు విన్నవించుకున్నారు. కానీ ఆర్ అండ్ బి అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల గుంతలకు ఎర్ర మట్టితో గుంతలు పూడ్చారు తప్ప శాశ్వతంగా మరమ్మత్తులు చేపట్టడం లేదు. చేసిన ప్యాచ్ వర్క్ దెబ్బతిని మళ్ళీ గుంతలు ఏర్పడ్డాయి. పెరిగిన భారీ వాహనాల వల్ల అధికంగా గుంతలు ఏర్పడి ఫ్లై ఓవర్ పై విద్యుత్ లైట్లు లేకపోవడం వలన తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రతినిత్యం ఆర్ అండ్ బి అధికారులు ఏర్పడిన గుంతలను చూస్తున్నారు తప్ప మరమ్మత్తులు చేపట్టడం లేదు. ఎదు రెదురుగా వచ్చే వాహనాలు గుంతలను తప్పించబోయి ఢీకొని ప్రమాదాలు జరుగుతున్నాయి. ఫ్లైఓవర్ బ్రిడ్జిపై ఏర్పడిన గుంతలను వెంటనే మరమ్మతు చేపట్టాలని ఆర్ఆండ్‌బీ శాఖ అధికారులను పలువురు వేడుకుంటున్నారు.

## క్రమశిక్షణ, వత్తిడిలేని విధంగా విద్యార్థులను తీర్చిదిద్దాలి





వికారాబాద్ బ్యూరో 09 జనవరి ప్రజాపాలన : ఉపాధ్యాయులు సన్మార్గం, క్రమశిక్షణ, వత్తిడిలేని విధంగా విద్యార్థులను తీర్చిదిద్దాలని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళ్ సై సౌందర రాజన్ హితవు పలికారు. సోమవారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని ఎన్నేపల్లి సమీపంలోని భృంగి పాఠశాల 20వ వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా తమిళ్ సై సౌందర రాజన్ కు భృంగి విద్యాలయాల వ్యవస్థాపకుడు మాజీ మంత్రి బిజెపి నాయుడు ఆలె చంద్రశేఖర్ భృంగి పాఠశాల కార్యదర్శి ఆలె ప్రమీల గౌతమి మాడల్ స్కూల్ డైరెక్టర్ వెంకట్ నారాయణ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గవర్నర్ తమిళ్ సై సౌందరరాజన్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేయాలని సూచించారు. ఆటపాటలను ప్రోత్సహిస్తూ విద్యార్థులకు విద్యనందించాలన్నారు. విలువలతో కూడిన విద్యను అందించాలి. కరోనా సమయంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వేల వ్యాక్సిన్లు అందించారన్నారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. పాఠశాల డైరెక్టర్ కుమారస్వామి పాఠశాల అభివృద్ధి నివేదికను చదివారు. వివిధ క్రీడల్లో పాల్గొన్న విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. అంతకు ముందు చిన్నారుల నృత్యాలు ప్రేక్షకులను కన్నార్పకుండా చేశాయి. మాజీ మంత్రి ఆలె చంద్రశేఖర్ మాట్లాడుతూ భారతదేశం సాంస్కృతిక సాంప్రదాయాలు ఉట్టిపడేలా భృంగి పాఠశాలలో సుశిక్షితులతో నైపుణ్యవంతులుగా తీర్చిదిద్దుతున్నామని స్పష్టం చేశారు. నా తల్లిదండ్రులు నా చదువుకు ఎంతో శ్రమకోర్చి విద్యావంతున్ని చేశారని భావోద్వేగంతో చెప్పారు. వెనుకబడిన వికారాబాద్ ప్రాంతంలో ఉత్తమ విద్యను అందించే లక్ష్యంతో భృంగి పాఠశాలను స్థాపించామని వెల్లడించారు. పాఠశాలను క్రమశిక్షణతో ముందుకు నడిపిస్తున్న పాఠశాల కార్యదర్శి ఆలె ప్రమీల చంద్రశేఖర్ కు ప్రత్యేకంగా అభినందిస్తున్నానని అన్నారు.

## మద్యం మత్తులో విద్యుత్ శాఖ లైన్ మెన్ వీరంగం



మంచిర్యాల , జనవరి 09, ప్రజాపాలన: మద్యం మత్తులో విద్యుత్ శాఖ లైన్ మెన్ వీరంగం భయందోనలలో మహిళలు వివరాల్లోకి వెళితే ఆదివారం మధ్యాహ్నం కోటపల్లి మండలం దేవులవాడ విద్యుత్ శాఖ లైన్ మెన్ గా విధులు నిర్వహిస్తున్న సత్యనారాయణ మిట్ట మధ్యాహ్నం 12 గంటలకు మత్తుగా తాగి భీమారం బస్టాండు, చర్చి ప్రాంతం వద్ద వీరంగం చేసి హాయిగా నిద్రలోకి జారుకున్నాడు దాంతో స్థానికంగా వున్నా మహిళలు ఊపిరి పీల్చు కొన్నారని, ఈ లైన్ మెన్ గతంలో జైపూర్ లో విధులు నిర్వహించే సమయం లో మత్తుగా తాగి విధులు నిర్వహించేవాడనే ఆరోపణలు కూడా ఉన్నాయి కొన్ని నెలల క్రితం కోటపల్లి మండలం రాంపూర్ బస్టాండ్ వద్ద సబ్ స్టేషన్ ల వద్ద కూడా చాలా సార్లు మత్తుగా పడుకొన్న సందర్భాలు ఉన్నాయని ఈ విధంగా మద్యం తాగి ఎల్ సి లు తీసుకొంటే కింది స్థాయి సిబ్బంది పరిస్థితి ఏంటి అని దీనితో సిబ్బంది ఒకటికి రెండు సార్లు ఎల్ సి చెక్ చేసుకొని ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకొని సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని దీనిపై ఉన్నత స్థాయి అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచిచుడాల్సిన పరిస్థితి ఏర్పడిందని స్థానికులు అంటున్నారు.

## పెద్ద తుండ్ల మదార్ ఆవుల దర్గా ఉర్స్ ఉత్సవం నేడే ప్రారంభం



ఇబ్రహీంపట్నం జనవరి తేదీ 9 ప్రజాపాలన ప్రతినిధి ఇబ్రహీంపట్నం మండలం పరిధిలోని పెద్దతుండ్ల ( తులేకలాన్ ) గ్రామంలో పురాతన మదార్ సావుల దర్గాను గ్రామపంచాయితీ పాలకవర్గం ఆధ్వర్యంలో పునరుద్ధరించుకొని మూడు సంవత్సరాలయ్యింది. ప్రతియేడు లాగే జనవరి 10న " మదార్ సావుల దర్గా ఉర్సు ఉత్సవాలు జరుపుటకు పంచాయితీ ప్రజాప్రతినిధులు , భక్తులు , గ్రామపెద్దలు నిర్ణయించినారు. రేపు మంగళవారం రోజున ఉదయం 8.00 గంటలకు ప్రారంభమయ్యే ఈ ఉర్సు ఉత్సవాల్లో పాల్గొనవలసిందిగా కోరుతున్నాం : దర్గా ఉర్సు ఉత్సవ కమిటీ , పెద్దతుండ్ల గ్రామంలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని చేయవలసిందిగా కమిటీ సభ్యులు కోరారు,

# నూతన రాష్ట్ర కమిటీ ఎన్నిక

## వ్యవస్థాపక అధ్యక్షులు గగనం మంతప్ప, గగనం శ్రీనివాసులు

ఇబ్రహీంపట్నం జనవరి తేదీ 9 ప్రజాపాలన ప్రతినిధి: అబ్దుల్లాపూర్మెట్ మండలం రంగారెడ్డి జిల్లా తెలంగాణ బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి, ఆధ్వర్యంలో నూతన రాష్ట్ర కమిటీ ఉస్మానియా యూనివర్సిటీ హైదరాబాద్ లో ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగాబి జే హెచ్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు గగనం మంతప్ప, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీనియర్ నాయకులు వ్యవస్థాపకులు శ్రీనివాసులు, ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ ఎస్సీ జాబితాలో ఉన్న బేడ బుడగ జంగాలకు ప్రతి కుటుంబానికి దళిత బంధు వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాజ్యాంగం ప్రకారం ఎస్సీ 59 ఉపకులాల్లో ఒకటని రాజ్యాంగం కల్పించిన హక్కులు రిజర్వేషన్లు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇప్పటికీ మా బేడ బుడగ జంగాలకు అందడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు ఉద్యమంలో రాష్ట్రవ్యాప్తంగా బేడ బుడగ జంగాలు తమ కళ్ల రూపాలతో అనేక ఉద్యమంలో పాల్గొన్నారు గుర్తు చేశారు తెలంగాణ రాష్ట్రము ఏర్పడి ఎనిమిది ఏళ్లు గడుస్తున్న విద్యా ఉద్యోగ ఆర్థిక సంక్షేమ రాజకీయ సంస్కృతిక రంగాలలో ఎలాంటి ప్రతినిత్యం లభించడం లేదు అన్నారు ప్రత్యేక ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్రతి కుటుంబానికి దళిత బంధు పథకాన్ని వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. బేడ బుడగ జంగం నూతన రాష్ట్ర కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక చేస్తున్నామని ఆయన తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులుగా సిరువాటి శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు గగనం వెంకటస్వామి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తూర్పాటి శ్రీనివాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా సిరివాటి మసికొండ, కడవంచి నరసింహ, గడ్డం కృష్ణయ్య, సిరివాటి రామకృష్ణ , రాష్ట్ర సోషల్ మీడియా అధ్యక్షులుగా దూపం అంజనేయులు, రాష్ట్ర సంస్కృతిక కార్యదర్శిగా తూర్పాటి శివ,రాష్ట్ర కార్యదర్శులుగాతూర్పాటి హనుమంతు, గగనం సహదేవుడు, మిర్యాల కిరిటీ,గగనం తిరుపతయ్య, గగనం రాజు, బయల్పాటి అంజి, రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా ఎడవెల్లి భాస్కర్,రాష్ట్ర సహాయ కార్యదర్శులుగాగగనం ముత్తమయ్య, సిరిశాల శీను మిర్యాలగూడ, సూర్యాపేట జిల్లా నుంచి శిరీషాల వెంకటేష్, టేకు ప్రకాష్ నిర్మల్ జిల్లా, యూత్ ఫెడరేషన్ కన్వీనర్లుగా మోతే మధు, గగనం




సాయి నారాయణ,సిరిగిరి శివ, కడమంచి నర్సింహులు,గడ్డం గంగన్న నిర్మల్ జిల్లా,రేవెల్లి బ్రమేష్ అమరచింత,యూత్ ఫెడరేషన్ గా నియమించడం జరిగింది. రాబోయే రోజుల్లో రాష్ట్ర కమిటీ లో పని చేస్తానని ఎవరైనా ముందుకు వస్తే వాళ్ళను కూడా కలుపుకుని కోవడానికి సిద్ధంగా ఉన్నాము అని ఆయన తెలిపారు. ఈ సమావేశాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ప్రత్యేక కృతజ్ఞతలు అయన తెలిపారు. నూతన అధ్యక్షులు సిరివాటి శ్రీనివాసులు మాట్లాడుతూ తమ సేవలు గుర్తించి నన్ను తెలంగాణ రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికల్లో భాగంగా ఏకగ్రీవంగా ఏనుకున్న సందర్భంగా వ్యవస్థాపక కమిటీకి రాష్ట్ర కమిటీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ రాబోయే కాలంలో మీ అందరి చేయూత ఇచ్చిన ప్రకారం మీ అందరి ఇచ్చిన బాధ్యతను తెలంగాణ రాష్ట్ర కమిటీని ఎన్నికల్లో భాగంగా ఈరోజు నన్ను ఈ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షునిగా బాధ్యతని మనసా వాచకమైన కొనసాగిస్తాను వచ్చే మన రాష్ట్రంలో వచ్చే ఏ నిధులైన బేడ బుడగ జంగం తరఫున నేను ప్రభుత్వాన్ని ఖండించి దిశగా పయనిస్తాను అందరూ నాకు సహకరించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను బేడ బుడగ జంగాలకు అందరికీ నేను పని చేస్తాను అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కార్యకర్తలు యూత్ ఫెడరేషన్ నాయకులు పాల్గొన్నారు.


# ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

**బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు**


| | | |
|---|---|---|
| నరోత్తమ్‌రెడ్డి | – మేడిపల్లి | – 9346970159 |
| వెంకటస్వామి | – మంచిర్యాల | – 9515048103 |
| ఎం. గైబులు | – వికారాబాద్ | – 9704570475 |
| టి.రాంబాబు | – శేర్లింగంపల్లి | – 6301925113 |
| సత్య కిషోర్ | – అమీర్‌పేట | – 6309723472 |
| బోడ మనోహర్ నంద | – కరీంనగర్ | – 9492927684 |
| రాజేందర్ ప్రసాద్ | – ఖమ్మం | – 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | – మధిర | – 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | – పాలేరు | – 9848895405 |
| పసుపులేటి ఈశ్వర్‌తేజ | – మధిర రూరల్ | – 6305269141 |
| ఆర్.శ్రీనివాస్ | – ఎర్రుపాలెం మండలం | – 8501020885 |
| బుక్య.శ్రీను | – బోనకల్ | – 8688810293 |
| సి.మల్లేష్ | – ఇబ్రహీపట్నం | – 9618028334 |
| దుంపాల రాజేష్ | – మేడ్చల్ | – 9000178307 |
| వై.నర్సింహులు | – తాండూరు | – 7207677049 |
| టి.సురేష్ చారీ | – ఆసిఫాబాద్ | – 9000983108 |
| డి.భాస్కర్ | – బెల్లంపల్లి | – 9440018863 |
| ఐ.నర్సింహయ్య | – జన్నారం రూరల్ | – 9493314399 |
| గొట్టె సురేందర్ | – మంచిర్యాల టౌన్ | – 9248528680 |
| గొడ్లబాబూరావు | – తల్లాడ | – 9848236015 |
| ఎల్.వెంకట్ | – మందమర్రి | – 8106891666 |
| మహమ్మద్ హాఫీజుద్దీన్ | – కేతనపల్లి | – 9701844456 |
| సాయిబాబు | – భద్రాద్రి కొత్తగూడెం | – 9603149645 |
| ఎన్.బండయ్య | – చేవెళ్ల | – 9959032940 |
| నరేందర్ | – చేవెళ్ల | – 9490148304 |
| ఎం.పరమేష్ | – శంకరపల్లి | – 7989723793 |
| ఊదిరి మహేష్ | – చౌటుప్పల్ | – 9550941419 |
| జి.అర్జున్ | – శంకరపట్నం | – 7386777544 |
| ఎం.యాదయ్య | – చేవేళ్ల నియోజకవర్గం | – 8328236516 |
| ఎం.మురళీ | – షాబాద్ | – 9989770468 |


## దిగివస్తున్న ద్రవ్యోల్బణం.. కాస్త తగ్గుముఖం పట్టిన ఆహార వస్తువుల ధరలు



బూర్గంపాడు (ప్రజా పాలన ప్రతినిధి.)దేశంలో ద్రవ్యోల్బణం దిగొస్తోంది. చిల్లర ధరల ఆధారిత ద్రవ్యోల్బణం 11 నెలల కనిష్ఠ స్థాయికి చేరి నవంబర్ లో 5.88 శాతంగా నమోదైంది. ఈ ఏడాది అక్టోబర్ లో ఇది 6.77 శాతంగా ఉండగా...గత ఏడాది నవంబర్ లో 4.67 శాతంగా నమోదైంది. ఆహార వస్తువుల ధరలు కాస్త దిగిరావడం ద్రవ్యోల్బణం తగ్గడానికి కారణమైంది. ఈ ఏడాది జనవరి నుంచి రిజర్వ్ బ్యాంక్ పెట్టుకున్న ఎగువ హద్దు 6 శాతం కంటే ఎక్కువగా నమోదైన ద్రవ్యోల్బణం ప్రస్తుతం కాస్త తగ్గింది. గత వారం వడ్డీరేట్ల పెంపు సందర్భంగా అత్యంత దారుణమైన 0ద్రవ్యోల్బణం మన వెనుక ఉందని రిజర్వ్ బ్యాంక్ వ్యాఖ్యానించింది. ధరల పెరుగుదల వ్యతిరేక పోరాటంలో అలసత్వానికి తావులేదని తెలిపింది. వచ్చే 12 నెలలు కూడా ద్రవ్యోల్బణం 4 శాతం కంటే ఎక్కువగానే ఉంటుందని రిజర్వ్ బ్యాంక్ అంచనా వేసింది.

## సొసైటీ చైర్మన్ తనపై చేసిన ఆరోపణలు ఖండించిన సీఈవో కుంజ రామారావు



అశ్వాపురం (ప్రజా పాలన ప్రతినిధి.) : నెల్లిపాక ప్రాథమిక వ్యవసాయ సొసైటీ చైర్మన్ కు సహకరించకపోవడమే సీఈఓ చేసిన తప్పు?జరిగిన పరిణామాలు చూస్తుంటే నిజమే అని అనిపిస్తుందని తుక్కని మధుసూదన్ రెడ్డి చేసిన అక్రమాలను కప్పిపుచ్చుకునేందుకు చైర్మన్ డి సి ఓ కు పదేపదే నా పై కంప్లైంట్ చేసి తను వాడుకున్న డబ్బులకు రసీదులు ఇవ్వకుండా ఆడిట్ జరగగానే ఆ అడిట్ రిపోర్ట్లో తన బండారం ఎక్కడ బయటపడుతుందని వాటి ఆధారంగా చర్యలు తీసుకోవాలని వాటినే యదార్థమని నమ్మించే ప్రయత్నం చేస్తున్నాడు అని సొసైటీ సిఓఈ ఆరోపించారు..సీఈఓ కుంజ రామారావు తెలిపిన వివరాల ప్రకారం మొండికుంట సొసైటీ చైర్మన్ తుక్కని మధుసూదన్ రెడ్డి సొసైటీ ఖర్చుల నిమిత్తం లెక్క పత్రం లేకుండా 5,20,000 తీసుకున్నాడని అడిట్ వస్తున్నా తీసుకున్న డబ్బులకు రసీదులుఇవ్వకుండా,బిల్లులు ఇవ్వకుండా తనని ఇబ్బంది పెట్టి ఆడిట్లో అవి తనేదో వాడుకున్నట్టు చెప్తున్నాడని ఆయన వాపోయారు. అలాగే కంప్యూటర్ ఆపరేటర్ కూడా తనే డబ్బులు ఇప్పించారు వాటి కూడా లెక్క పత్రం చూపెట్టకుండా ఆడిట్లో వాటిని వచ్చే విధంగా చేశారు .తన తప్పులు బయటపడతాయని ఇవన్నీ సీఈవో చేసినట్టు నమ్మించారు సొసైటీ చైర్మన్ నేను జాయిన్ అయిన దగ్గర్నుంచి చైర్మన్ చేసే అక్రమాలకు అడ్డుగా ఉన్నానన్న కారణంతో అక్కసు తోనే ఈ పని చేశాడని బోరున విలపించాడు. నేనే తప్పు చేసుంటే నాకు మెమో ఇవ్వకుండా నన్ను వివరణ అడక్కుండా ఇబ్బందులు గురి చేస్తున్నారని వాపోయాడు. ఆదివాసీ మండల కమిటీ ముందు చెప్పడం జరిగిందని దీనికి స్పందించిన జాక్ అధ్యక్షులు మాట్లాడుతూ మీ రాజకీయ కుయుక్తులకు మా ఆదివాసులకు ఏమి తెలియదని నీ తెలివితేటలు మాపై ప్రదర్శించవద్దని ఆదివాసి జాకు మండల అధ్యక్షుడు కుంజా రామారావు,పిసా కమిటీ మండల అధ్యక్షులు చాప ముత్తయ్య తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు తంగేళ్ల భద్రయ్య తీవ్రంగా ఖండించారు . భద్రయ్య మాట్లాడుతూ ఒక ఆదివాసీనని ఇబ్బందులు గురి చేస్తే సహించేది లేదని నిజా నిజాలు వెలుగులోకి రావాలంటే పూర్తిస్థాయి విచారణ చేయాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోర్స దుర్గారావు బిఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు సప్కా నరేష్ ,ఎలకం నాగార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ కార్యాలయంలో వైసీపీ నాలుగేళ్ల సంబరాలు

పొన్నూరు జనవరి9( ప్రజా పాలన ప్రతినిధి) : పొన్నూరు పట్టణం వైయస్సార్ సిపి కార్యాలయంలో సోమవారం ప్రజా సంకల్పయాత్ర నాలుగు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా పొన్నూరు ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య పార్టీ శ్రేణులతో కలిసి దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా భావిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సారధ్యంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఎదుర్కొనలేక టిడిపి, జనసేన పార్టీలు దుష్ప్రచారాలు చేస్తున్నాయని మండిపడ్డారు. ప్రజా భద్రత కొరకే ప్రభుత్వం జీవో నెంబర్ ఒకటి తీసుకు వచ్చిందని దాన్ని ప్రతిపక్షాలు తప్పు పట్టడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

## పి అర్ టీ యూ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



చేవెళ్ల జనవరి 09, (ప్రజాపాలన):పి అర్ టీ యూ నూతన కలెండర్ ను సోమవారం చేవెళ్ల మండల కేంద్రంలో పి అర్ఆ టీ యూ మండల అధ్యక్షులు విష్కరించారు.పి అర్ టీ యూ మండలఅధ్యక్షులు మాట్లాడుతూ నూతన సంవత్సరం అందరూ సంతోషంగా ఉండాలని అదేవిధంగా పి అర్ టీ యూ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి గుర్రం చెన్నకేశవరెడ్డి గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సత్యయ్య గౌడ్ ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్ ,ఎంఈఓ అక్బర్, కళాశాల ప్రిన్సిపాల్ టేనావతి నరసింహారెడ్డి దయానంద్, నరేందర్ మరియు కళాశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి రూ1లక్ష 35 వేలు ఆర్థిక సహాయం అందజేసిన బీఆర్ఎస్ నాయకులు బండారి లక్ష్మారెడ్డి



మేడిపల్లి, జనవరి 9 (ప్రజాపాలన ప్రతినిధి): హబ్సిగూడ నుండి ఉప్పల్ కు వెళ్లే ప్రధాన రహదారిలో నెలకొన్న శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ ప్రహరీ గోడ నిర్మాణం కోసం బీఎల్అర్ ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బండారి లక్ష్మారెడ్డి రూ 1లక్ష 35 వేలు ఆర్థిక సహాయాన్ని ఈవో భాగ్యలక్ష్మి,మేనేజర్ శ్రీనివాస్ శర్మ ( పంతులు) కు అందజేశారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ బిఎల్అర్ ట్రస్ట్ ద్వారా అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.అభయాంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బాన్నల ప్రవీణ్, నేమురి మహేష్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డికొకొండ జగన్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి కేసీఆర్ కు భద్రాద్రి ఘనస్వాగతం పలకాలి: పినపాక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్, జిల్లా అధ్యక్షులు..రేగా



బూర్గంపాడు ( ప్రజాపాలన.) : 12న ఎక్కడచూసిన పండుగ వాతావరణం కనపడాలి.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రూపురేఖలు మార్చిన ఘనత సీఎం కేసీఆర్ దే.అని మీరు ఎమ్మెల్యేగా ఇచ్చిన అవకాశాన్ని బాధ్యతగా బావించాను.. అభివృద్ధిని ప్రజల ముందు ఉంచాను. లక్షల వైద్యం పేదోని ఇంటి ముందుకు తెచ్చిన, దాని వెనుక నా..కష్టం..నష్టం నాకు తెలుసు.! ఎన్నో అవమానాలు, ఎన్నో అవరోధాలు అన్నింటినీ భరించా... అది ప్రజల కోసమే...ప్రజల అభివృద్ధి కోసం రేగా కాంతారావు ఎక్కడ తగ్గలేదు జీవితములో ఎన్నో పొందాను ఎన్నో పోగొట్టుకున్న నాకు పదవులు ముఖ్యం కాదు ప్రజలు ముఖ్యం,వారి కోసమే ఎన్నో చేస్తున్నాను. పినపాక నియోజకవర్గ రూపురేఖలు మారుస్తున్నాని ఒకప్పుడు పినపాక నియోజకవర్గం పరిస్థితి ఇప్పటి నియోజకవర్గ రూపురేఖలు మీ మనసులో పోల్చుకోండని. పినపాక నియోజకవర్గం కోసం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధి కోసం ఎన్నో నిధులు తెచ్చాను ఇంకా నిధులు తెచ్చి అభివృద్ధి చేయడానికి నేను సిద్ధం. ప్రతి కార్యకర్త సీఎం పర్యటనలో పాలు పంచుకోవాలనిపినపాక నియోజకవర్గ అభివృద్ధి ప్రతి ఒక్కరికి మేలు జరిగింది. ఇంత తక్కువ కాలంలో ఇంత అభివృద్ధిని గత పాలకులు ఎవరు చెయ్యలేదు. అది సీఎం కేసీఆర్ పాలనలో నాతోనే సాధ్యం అయ్యిందనిఎన్నో అద్భుతమైన నిర్మాణాలు, కట్టడాల వెనుక నా..శ్రమ ఎంత ఉందని ప్రజలు గ్రహించాలనిపినపాక నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కోసం ఎన్నో భరించాను.. వారి కోసం ఎన్నో త్యాగం చేశా, ఒక్కసారి పినపాక నియోజక వర్గ ప్రజలు ఆలోచించాలని సీఎం కేసీఆర్ పర్యటనను విజయవంతం చేసి సీఎం కేసీఆర్ కి పార్టీ కార్యకర్తలు, ప్రజలు ఘనస్వాగతం పలకాలనిపినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే...ప్రభుత్వ విప్... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేఖ కాంతారావు ఒక ప్రకటనలో తెలిపారు.

## హరితహారానికి మొక్కలను సిద్ధం చేయాలి



జన్నారం, జనవరి 9, ప్రజాపాలన: మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని పల్లె ప్రగతి లో భాగంగా రాబోయే సంవత్సరం హరితహారానికి మొక్కలను సిద్ధం చేయాలని సోమవారం ఎంపీడీవో అరుణారాణి సూచించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో ఉన్న పల్లె ప్రగతి నర్సరీని పరిశీలించారు. గ్రామపంచాయతీ నర్సరీలో మొక్కలను సందర్శించి సుందరంగా తీర్చిదిద్దాలని ఆమె తెలిపారు .పల్లె ప్రగతి హరితహారం లో భాగంగా నర్సరీలలో కొత్త మొక్కల, పండ్ల మొక్కలను పెంపకానికి నర్సరీ సిబ్బంది ప్రత్యేక సిద్ధ తీసుకోవాలని ఆమె సూచించారు. నర్సరీలలో నాటిన మొక్కలను నీరు పోసి సంరక్షించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ రవీందర్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు తిమ్మాపూర్ సర్పంచ్ జాడిగంగాధర్, గ్రామ కార్యదర్శి లావణ్య పాల్గొన్నారు.

## కేశవరావుకు నివాళులర్పించిన బీఆర్ఎస్ నాయకులు..



తల్లాడ, జనవరి 9 (ప్రజా పాలన న్యూస్): తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన చీకటి కేశవరావు దశదిన కర్మ సోమవారం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ నాయకులు తుమ్మలపల్లి రమేష్, పొన్నం కృష్ణయ్య, మాజీ ఎంపిటిసి తాళ్ల జోసెఫ్, మారెళ్ళ మల్లికార్జునరావు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో నాయకులు ఎల్లంకి వెంకటేశ్వరరావు, మల్లిడి శేషయ్య, గుమ్మా వలరాజు తదితరులు ఉన్నారు.

## నాగేశ్వరావును పరామర్శించిన మాజీ ఎంపీ పొంగులేటి..



తల్లాడ, జనవరి 9 (ప్రజాపాలన న్యూస్): తల్లాడ మండలంలోని నారయ్యబంజర గ్రామానికి చెందిన చల్లా నాగేశ్వరరావును ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి సోమవారం పరామర్శించారు. నాగేశ్వరరావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన విషయం తెలిసిందే. ఈ విషయం తెలుసుకున్న పొంగులేటి ఆయనను పరామర్శించి త్వరగా కోలుకోవాలని, ధైర్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట నాయకులు తుళ్లూరు బ్రహ్మయ్య, మువ్వా విజయబాబు, గోపిశెట్టి వెంకటేశ్వర్లు, గణేశుల రవి, బానోతు నరసింహారావు, పొట్రు శ్రీనివాసరావు, బి నాగేశ్వరరావు, శీలం శ్రీనివాసరెడ్డి, మాగంటి శ్రీను, మీర్జా మైబు, చల్లా తిరుపతిరావు, సూర్యదేవర రమేష్ బాబు, చల్లా క్రిష్ణ యాదవ్, తదితరులు ఉన్నారు.

## అదనపు కలెక్టర్ తిరుపతిరావు జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ దరఖాస్తులు స్వీకరించారు



ఇబ్రహీంపట్నం జనవరి తేదీ 9 ప్రజాపాలన ప్రతినిధి: సోమవారం రోజున రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజావాణిలో భాగంగా ప్రజల నుండి అదనపు కలెక్టర్ తిరుపతి రావు జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియతో కలిసి దరఖాస్తులను స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు వివిధ సమస్యలపై దరఖాస్తులను అందజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ఆయా శాఖల అధికారులు పరిశీలించి నిబంధనల మేరకు సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ రోజు ప్రజావాణిలో వివిధ అంశాలపై 120 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నారుగూడెంలో నేడు కేంద్ర మంత్రి పర్యటన



తల్లాడ, జనవరి 9 (ప్రజాపాలన న్యూస్): ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ, సహకార శాఖ సహాయ మంత్రి బి ఎల్ వర్మ తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంలో రైతులతో ముఖాముఖి చర్చజరుపుతారని, ఈ పర్యటనను విజయవంతం చేయాలని బిజెపి నాయకులు నంబూరు రామలింగేశ్వర రావు, తల్లాడ మండల అధ్యక్షులు ఆపతి వెంకట రామారావు పిలుపునిచ్చారు. సోమవారం తల్లాడ ల వారు మాట్లాడుతూ భవిష్యత్తులో రాబోయేది భారతీయ జనతా పార్టీ ప్రభుత్వమేనని, సీఎం కేసీఆర్ భారతీయ జనతా పార్టీని చూసి బెదిరిపోతున్నాడని అన్నారు. ఈ కార్యక్రమంల సెక్రటరీ గాద కృష్ణారావు, వాడవల్లి నాగేశ్వరరావు, రాయల రమేష్, ఎల్లంకి భాస్కర్ పాల్గొన్నారు.

## దళితులపై జరిగిన దాడులను మొత్తంగా పరిగణలోకీ తీసుకొని దాడులు చేసిన వారిపై కేసు నమోదు చేయాలి



ప్రజాపాలనాకొడంగల్ ప్రతినిధి09: వికారాబాద్ జిల్లా కలెక్టర్ గారికి కొడంగల్ తహసిల్దార్ గారి ద్వారా దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఈరోజు దళిత ప్రజా సంఘాల పార్టీల ఆధ్వర్యంలో కొడంగల్ తహసిల్దార్ గారి ద్వారా ప్రభుత్వానికి విజ్ఞాపన లేఖను పంపడం జరిగింది. ఈ లేఖలో కొడంగల్ రావులపల్లి అంబేద్కర్ విగ్రహ సభ సందర్భంగా జరిగిన వివిధ సమూహాల ఆందోళనల ఫలితంగా రాష్ట్రంలోని వివిధ గ్రామాలలో దళితులపై బిజెపి దాని అనుబంధ సంఘాలకు సంబంధించిన వారు దాడులను కొనసాగించారు. ఈ దాడులు ముఖ్యంగా చైతన్యవంతమవుతున్న దళితులను అణచడానికి, రాబోయే ఎన్నికల్లో రాజకీయాల్లో పొందడానికి సంబంధించిన ఎత్తుగడలలో భాగంగానే అయ్యప్ప భక్తుల చాటున ఈ దాడులు చేశారని దళిత ప్రజా సంఘాలు ఆరోపించాయి. నారాయణపేట జిల్లాలో వికారాబాద్ జిల్లాలో దళితులపై జరిగిన దాడులను మొత్తంగా పరిగణలోకీ తీసుకొని దాడులు చేసిన వారిపై కేసు నమోదు చేయాలని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు లేఖలో ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణలో కొనసాగుతున్న వైశ్యమ్యాలను నిలువరింప చేయడానికి మరియు భౌతిక వాదులకు ప్రజాస్వామ్య వాదులకు దళితులకు రక్షణ కల్పించాలని ఆ లేఖలో పొందుపరిచారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు చంద్రయ్య ఎస్సీ, ఎస్టి,బీసీ మైనార్టీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు, %బ%. రమేష్ బాబు అంబేద్కర్ సంగం తాలూకా అధ్యక్షులు గారు, ఎరన్ పల్లి శ్రీనివాస్ తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు, సూర్య నాయక్ ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు, లక్ష్మప్ప జిల్లా నాయకులు, అంజలయ్య కేవిన్పిఎస్ మండల అధ్యక్షుడు,స్వేరో తాలూకా అధ్యక్షులు సాయిలు, వెంకట్ గార్లు, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ నాయకులు దస్తప్ప గారు, చిన్ని కృష్ణ జిల్లా నాయకులు, కరాటే వెంకటయ్య, కాశీనాథ్, నియోజకవర్గ మండల, గ్రామాల నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో 50 మందికి పైగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్రెడ్డి రంగారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ లో చేరికలు



ఇబ్రహీంపట్నం జనవరి తేదీ 9 ప్రజాపాలన ప్రతినిధి: కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ శాసనసభ్యులు, టిపిసిసి ఉపాధ్యక్షులు మల్ రెడ్డి రంగారెడ్డి సమక్షంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చీమల జంగయ్య, మాజీ సర్పంచ్ లాలు నాయక్, మాజీ ఎంపీటీసీ కాట్రోత్ లాలు నాయక్ ఆధ్వర్యంలో 100 మందికి పైగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం గడ్డ కాంగ్రెస్ పార్టీకి అడ్డాగా మారిందని, అధికార పార్టీ కి చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతుండడమే దీనికి నిదర్శనము అని తెలిపారు... రాబోయే కాలంలో ఇబ్రహీంపట్నం గడ్డపై కాంగ్రెస్ జండా ఎగరడం ఖాయమని అన్నారు. చీమల జంగయ్య యాదవ్, మాచర్ల మాజీ సర్పంచ్ రామావత్ లాలు నాయక్, మాజీ ఎంపిటిసి మాజీ ఉపసర్పంచ్ కట్రోత్ లాలు నాయక్, మాజీ సర్పంచ్ మంచర్ల లాలు, చీమల గణేష్ యాదవ్, చీమల సురేష్, పగుడాల శ్రీశైలం, అంబోత్ పఖీర, వంగల బుగ్గరాములు, రమావత్ భాష, పిడుగు జంగయ్య, చీమల కృష్ణ, రమవత్ పట్ల, రమావత్ డాగు, ఎరమోని రాజు, చీమల శంకర్, జొన్నలగడ్డ రాములు, దేవసోత్ శ్రీను, పిడుగు పాండు, మంచర్ల మౌన్య, చీమల వంశీ, జెనిగే మహేష్, ఎరమోని నందు, చీమల పాండు, చీమల ఆంజనేయులు, చీమల జగదీష్, చీమల సాయి, చీమల తరుణ్, చీమల ప్రవీణ్. తదితరులు పాల్గొన్నారు,

## బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ వైద్య సేవలు అభినందనీయం: సర్పంచ్ సాధినేని చంద్రకళావతి



బోనకల్, జనవరి 9 ప్రజా పాలన ప్రతినిధి: మండలంలోని నారాయణపురం గ్రామంలో బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో గ్రామ పంచాయతీ నందు మేఘ శ్రీ హాస్పిటల్స్ వారిచే నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం సోమవారం విజయవంతమైంది. ఈ క్యాంపులో 120 మంది పేషంట్లకు బిపీ, షుగర్, ఈసిజి, హిమోగ్లోబిన్, సిరమ్క్రియాటిన్ పరీక్షలు నిర్వహించారు. మేఘశ్రీ హాస్పిటల్స్ ప్రముఖ వైద్యులు టి పవన్ కుమార్ పేషంట్లకు వైద్యసేవలందించి, ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ సాధినేని చంద్రకళావతి మాట్లాడుతూ.. గత రెండు సంవత్సరాలుగా మండల కేంద్రంలో అమరజీవి తూము ప్రకాశరావు జ్ఞాపకార్థం బిపీ, షుగర్, కంటి ప్రత్యేక క్యాంపును నిర్వహిస్తున్న బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయమని కొనియాడారు. బత్తినేని అంబులెన్స్, మేఘశ్రీహాస్పిటల్స్ అత్యవసర సమయాల్లో ప్రాణాలను కాపాడాతూ ప్రాణదాతగా నిలిస్తుందన్నారు. బత్తినేని ట్రస్ట్ వైద్య సేవలు అన్ని గ్రామాలకు విస్తరించాలని కోరారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన మేఘశ్రీ హాస్పిటల్స్ వైద్యసేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా వైద్యులు టి పవన్ కుమార్ మాట్లాడుతూ.. పేదలకు మెరుగైన వైద్యం అందించే సదుద్దేశ్యంతో మేఘశ్రీ హాస్పిటల్స్ హెల్త్ కార్డును రూపొందించామన్నారు. మండలంలోని ప్రతి ఒక్కరూ ఈ కార్డును పొంది సద్వినియోగించుకోవాలని సూచించారు. నేటి జీవనశైలితో ప్రతి ఒక్కరూ అనారోగ్య బారిన పడుతున్నారని ముందస్తు జాగ్రత్తలతో ఆరోగ్యంగా జీవించవచ్చన్నారు. మండలంలోని జర్నలిస్టులందరికీ అతిత్వరలో ఉచితంగా మేఘశ్రీహాస్పిటల్స్ హెల్త్ కార్డును అందజేయనున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు సాధినేని మల్లికార్జున్ రావు, క్యాంపు నిర్వాహకులు ఆకెన పవన్, సాధనపల్లి ఆమర్నాథ్, నిఖిల్ సిబ్బంది యంగల గిరి, పండగ గోపి, ఇవాంజిలిన్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం





ప్రజాపాలన షాబాద్: షాబాద్ మండల్ కక్కులూర్ గ్రామంలో వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అదితిగా విచ్చేసిన ఎమ్మెల్యే కాలే యాదయ్య రిబ్బన్ కట్ చేసి ఇరుజట్ల కెప్టెన్ల ముందు టాస్ వేయించి ఆటను ప్రారంభించి కాసేపు సరదాగా ఆటలో పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటలు మానసిక ఉల్లాసానికి చాలా ముఖ్యమైనవి ప్రతిరోజు ఆటలు ఆడడం ద్వారా మానసిక ఉల్లాసంతో పాటు శరీరం దృఢంగా ఉంటుంది తద్వారా రోజంతా ఉల్లాసంగా మనం చేసే పనిలో కూడా చురుకుగా పాల్గొనడం జరుగుతుంది అందుకని సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేయించాడు అని అన్నారులి లిఅదేవిధంగా సర్పంచ్ మమతా జీవన్ రెడ్డి రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ మదుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఆటలు మానసిక ఉల్లాసానికి శరీర దృఢత్వానికి ఎంత దోహదం చేస్తాయి మా చిన్నతనంలో ఎన్నో రకాలైన ఆటలు ఆడేవారమని అకాలంలో ఫిజికల్ గేమ్స్ ఎక్కువ ఆడేవారని ఇప్పుడున్న జనరేషన్ ఆన్లైన్ గేమ్స్ ఎక్కువ ఆడుతున్నారు అందుకనే మనోధైర్యం కోల్పోయి చిన్న చిన్న కారణాలకే సూసైడ్ వరకు వెళ్తున్నారని అన్నారు మా గ్రామంలో ఇప్పటినుంచి యువకులు క్రీడా ప్రాంగణాన్ని ఉపయోగించుకొని ఆటలే కాకుండా కానిస్టేబుల్ పోస్టులకు ఈవెంట్స్ ప్రాక్టీస్ చేసుకోవడానికి లైటింగ్ సౌలభ్యం కూడా కల్పిస్తామని అన్నారులి లిఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, మమతా జీవన్ రెడ్డి, డిప్యూటీ సర్పంచ్ కలల్ నర్సింలు గౌడ్, ఎంపిటిసి కర్ణాకర్ రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్,మధుసూదన్ రెడ్డి ,జనార్దన్ రెడ్డి సుదర్శన్ రెడ్డి కృష్ణయ్య గౌడ్, మంగలి శ్రీనివాస్,రమేష్, యాదగిరి, యాదయ్య, కృష్ణయ్య భాస్కర్, నర్సింలు బాలరాజ్, బలరాం,కృష్ణ ఎస్సై బల్ రాజు తదితరులు పాల్గొన్నారులి

## బైశాఖీ క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేసిన మంత్రి తలసాని...



అమీర్ పేట్ (ప్రజాపాలన ప్రతినిధి ):సద్ సంగత్ ప్రభందక్ కమిటీ గురుద్వారా సాహెబ్ అమీర్ పేట్ వారు నిర్వహించిన బైశాఖీ క్రికెట్ టోర్నమెంట్ , ఇతర ఆటల పోటీల ముగింపు వేడుకలు అమీర్ పేట్ జీ హెచ్ ఎం సీ గ్రౌండ్ లో జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ హాజరై కమిటీ వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఇలాగే ఆటల పోటీలు,క్రికెట్ టోర్నమెంట్ పెద్ద ఎత్తున జరగాలని, ఈ రకంగా కుటుంబ సభ్యులు పాల్గొంటే ఎంతో ఆహ్లాదకరంగా ఉంటుంది అని అన్నారు. కమిటీ వారు యువత కి క్రికెట్ టోర్నమెంట్ మరియు మహిళల కోసం మ్యూజికల్ చైర్,లెమన్ స్పూన్ ఆటలు నిర్వహించారు. నిర్వహుకులకు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తన తరుపున లక్ష రూపాయలు బహుమానం, రెండు క్రికెట్ కిట్స్ అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శేషు కుమారి ,అశోక్ యాదవ్,సురేందర్ రాజు సింఘ్,అనంజిత్ కౌర్, సుమిత్ సింగ్,జోగిందర్ సింగ్ నిర్వాహకులు బల్వేందర్ సింగ్,మౌంటీ సింగ్, సత్బిర్ సింగ్,ఇంద్రపాల్ సింగ్ మరియు గురుద్వారా అధ్యక్షులు భాగిందర్ సింగ్ ,కార్యదర్శి సురేందర్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ సన్మానించిన చిలకల బుగ్గ రాములు

ఇబ్రహీంపట్నం జనవరి తేదీ 9 ప్రజాపాలన ప్రతినిధి: నూతనంగా ఎన్నికైన మార్కెట్ కమిటీ చైర్మన్ ఏర్పుల చంద్రయ్య ను సన్మానించిన బిఆర్ఎస్ పార్టీ ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు చిలకల బుగ్గరాములు మరియు ఎస్సీ సెల్ అధ్యక్షులు మైసయ్య ప్రధాన కార్యదర్శి మందమోహన్ మరియు మార్కెట్ కమిటీ డైరెక్టర్ జానీ భాష మరియు యూత్ మండల్ ఆర్గనైజర్ సెక్రెటరీ ప్రేమ్ .మరియు ఏర్పుల శీను, ధ్రువ కుమార్ శంకర్, జోగు కుమార్, గట్టు పాండు, మరాఠీ సురేందర్, తదితరులు పాల్గొన్నారు,

## క్రీడలతో నాయకత్వ లక్షణాలు వృద్ధి

### యజ్ఞ ఫౌండేషన్ కరస్పాండెంట్ డాక్టర్ ఉజ్వల్







వికారాబాద్ బ్యూరో 9 జనవరి ప్రజాపాలన : క్రీడలతో మానసికోల్లాసం చురురుదనం సమయస్ఫూర్తి నాయకత్వ లక్షణాలు వృద్ధి చెందుతాయని యజ్ఞ ఫౌండేషన్ కరస్పాండెంట్ డాక్టర్ ఉజ్వల్ అన్నారు. సోమవారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని ధన్నారం గ్రామ సమీపంలో స్వామి వివేకానంద గురుకుల్ హ్యూమన్ ఎక్సలెన్స్ లో జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని బాలబాలికలకు ఖోఖో, చెస్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో సుమారుగా 20 పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఖోఖో ఆటల పోటీల నిర్వహణలో న్యాయ నిర్ణేతలుగా వ్యాయామ ఉపాధ్యాయులు ప్రతాప రెడ్డి పిఈటీలు పాల్గొన్నారు. చెస్ నిర్వహణ ఆటల పోటీలో అనిత రాణి, గంగా ప్రసాద్ నిర్వహించారు. ఆటల ద్వారా విద్యార్థులకు చురుకుదనము, కలివిడితనము, స్నేహభావము శరీర దారుఢ్యం ఏర్పడుతుందని స్పష్టం చేశారు. విద్యార్థులు చదువులో కూడా చక్కగా రాణిస్తారని వెల్లడించారు. ఆటల ద్వారా ప్రేరణ పొందిన విద్యార్థులు ముందు ముందు రాష్ట్ర స్థాయిలో పాల్గొనాలని సూచించారు. క్రీడల్లో పాల్గొన్న విద్యార్థులకు భోజన వసతి కల్పించి వారిని ఆనందపరిచి ఆశీర్వదించారు.

## ఎడ్యుకేషన్ డైరెక్టర్లకు ఖాళీగా ఉన్న పోస్టులను ప్రభుత్వం భర్తీ చేయాలి



ఇబ్రహీంపట్నం జనవరి తేదీ 9 ప్రజాపాలన ప్రతినిధి: జూనియర్ కళాశాలల్లో కాలిగా ఉన్నటువంటి ఫిజికల్ ఎడ్యుకేషన్ డెరెక్టర్ల పోస్టుల భర్తీకి రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ – టీఎస్పిఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసింది. అందులో 91 పోస్టులకు బుధన పెట్టారు. అనగా ఎంపీ ఈ డి తో పాటు ఏదైనా ఒక కామక పీజీ చేసి ఉన్న అభ్యర్థులు మాత్రమే అర్హులు లు అని పెట్టింది. అసలు ఇలాంటి నిబంధన దేశంలో ఉన్నటువంటి ఎన్.సి.ఆర్.టి లో కూడా లేదు. మరియు యు జి సి కేవలం ఒళ్ళె విద్యార్థికి ఒక్క వీటి కి మాత్రమే స్కాలర్షిప్ అందిస్తుంది. అలాంటప్పుడు రెండు పీజిల నిబంధన ఎలా పెడతారు. అలా పెట్టి ప్రభుత్వం గత కొన్ని సంవత్సరాలుగా నోటిపికేషన్ కోసం రాత్రి ప్రగటం లేదా లేకుండా ఉద్యోగం సంపాందించడమే ఆశగా, జీవిత ధ్యేయంగా పెట్టుకొని ఉన్న అభ్యర్థుల ఆశలపై నీళ్ళు చల్లే ప్రయత్నం చేస్తుంది. దయచేసి టి ఎస్ పి ఎస్ సి చైర్మన్ గారు నీటిపికేషన్లో ఈ యొక్క నిబంధనను తొలగించాలని కోరుతున్నాము. రాష్ట్ర వ్యాప్తంగా అభ్యర్థులు ఆందోలన చేస్తాము.

## ఐకాన్ స్టార్ ఫ్యాన్స్ కి యంగ్ హీరో సర్ ప్రైజ్!



విభిన్నమైన సినిమాలతో కెరీర్ లో దూసుకుపోతున్న యంగ్ హీరో కిరణ్ అబ్బవరం. తను కథానాయకుడిగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'వినరో భాగ్యము విష్ణుకథ'. స్టార్ ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో జీఏ2 పిక్చర్స్ బ్యానర్ పై బన్నీ వాసు ఈ మూవీని నిర్మిస్తున్నాడు. ఈ మూవీ ద్వారా మురళీ కిషోర్ అబ్బూరి దర్శకుడిగా పరిచయం అవుతున్నాడు. కష్మీర పరదేశి హీరోయిన్ గా నటిస్తోంది. ఈ మూవీని ఫిబ్రవరి 17న భారీ స్థాయిలో రిలీజ్ చేయబోతున్నారు. రీసెంట్ 'వైబ్ ఆఫ్ వినరో భాగ్యము విష్ణుకథ'అంటూ గ్లిమ్స్ ని విడుదల చేశారు. సరికొత్త నేపథ్యంలో సాగే కథ కావడంతో గ్లిమ్స్ ప్రతీ ఒక్కరినీ ఆకట్టుకుంది. తాజాగా విడుదల చేసిన 'వాసవ సుహాస...' అంటూ సాగే లిరికల్ వీడియోని విడుదల చేస్తే ఇది కూడా యూత్ ని విశేషంగా ఆకట్టుకుని సినిమాపై అంచనాల్ని పెంచేసింది. నేపథ్యంలో ఈ మూవీ టీజర్ ని జనవరి 9న రిలీజ్ చేయాలని మేకర్స్ ప్లాన్ చేశారు. కానీ ఇదే రోజున సమంత టైటిల్ పాత్రలో నటించిన గుణశేఖర్ మూవీ'శాకుంతలం' ట్రైలర్ రిలీజ్ అవుతుండటంతో 'వినరో భాగ్యము విష్ణుకథ' టీజర్ ని వాయిదా వేశారు. 9న రిలీజ్ చేయాల్సిన ఈ మూవీ టీజర్ ని జనవరి 10 ఉదయం 10:30 నిమిషాలకు రిలీజ్ చేస్తున్నారు. ఈ విషయాన్ని హీరో కిరణ్ అబ్బవరం సోషల్ మీడియా వేదికగా వెల్లడించాడు. అందే కాకుండా మరో ఆసక్తికరమైప విషయాన్ని వెల్లడించాడు. టీజర్ కు చిన్న అంతరాయం.. అయితే మీ ఎదురుచూపులకు విలువకు తగ్గ రీతిలో టీజర్ వుంటుంది. మరి టీజర్ లో అల్లు అర్జున్ గారి ఫ్యాన్స్ అల వైకుంఠపురములో'అభిమానులకు ఆ సర్ ప్రైజ్ ఏంటో తెలియాలంటే మంగళవారం ఉదయం 10:30 గంటల వరకు వేచి చూడాల్సిందే.

## దసరా లీక్స్.. గట్టిగా ఇస్తాం ఆగండంటున్న మేకర్స్..!



నేచురల్ స్టార్ నాని హీరోగా శ్రీకాంత్ ఓదెల డైరెక్షన్ లో వస్తున్న భారీ బడ్జెట్ మూవీ దసరా. ఈ సినిమాను ఎస్.ఎల్.వి సినిమాస్ బ్యానర్ లో సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. నాని కెరీర్ లో ఇంత భారీ బడ్జెట్ తో వస్తున్న ఫస్ట్ మూవీ ఇదే. సినిమాలో నాని రఫ్ లుక్ తో అదరగొట్టనున్నారు. ఇప్పటికే ప్రచార చిత్రాలతో దసరా సినిమాపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఇక దసరా సినిమాపై ఏర్పడ్డ ఈ బజ్ తో సినిమా నుంచి కొన్ని లీక్స్ ప్రారంభమయ్యాయి. సినిమా షూటింగ్ స్పాట్ నుంచే ఈ లీక్స్ అయినట్టుగా తెలుస్తుంది. అయితే దీనిపై అలర్ట్ అయిన చిత్ర యూనిట్ దసరా నుంచి లీక్డ్ వీడియో బయటకు వచ్చింది. ఫ్యాన్స్ అంతా కొద్ది రోజులు వెయిట్ చేస్తే మీకు కావాల్సిన అప్డేట్ గట్టిగా ఇస్తాం అన్నారు. దసరా టీం సినిమాలో నాని మాట్లాడే యాసతో ఈ కామెంట్ పెట్టడం ఫ్యాన్స్ ని అలరిస్తుంది. ఇక కెరీర్ లో కొత్తగా ప్రయత్నించడంలో ఎప్పుడూ ముందుండే నాని ఫస్ట్ టైం ఊర మాస్ పాత్రలో కనిపిస్తున్నారు. దసరా సినిమా నాని కెరీర్ లో ప్రత్యేకమైన సినిమా గా నిలుస్తుందని చెబుతున్నారు. మార్చి 30న రిలీజ్ ఫిక్స్ చేసిన ఈ సినిమాపై ఇప్పటికే సూపర్ క్రేజ్ రాగా సినిమాపై మరింత బజ్ తెచ్చేందుకు మేకర్స్ దృష్టి పెడుతున్నారు. నాని సరసన కీర్తి సురేష్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాకు సంతోష్ నారాయణన్ మ్యూజిక్ అందిస్తున్నారు. నాని కీర్తి సురేష్ ఈ ఇద్దరు ఆల్రెడీ నేను లోకల్ సినిమా లో జత కట్టారు. ఆ సినిమా సూపర్ హిట్ అయ్యింది. మళ్లీ ఇద్దరు కలిసి దసరా కోసం కలిసి నటించారు. సినిమాలో కీర్తి సురేష్ కూడా పల్లెటూరి అమ్మాయిగా కనిపిస్తుందని తెలుస్తుంది. తెలంగాణా బ్యాక్ డ్రాప్ లో పీరియాడికల్ సబ్జెక్ట్ తో వస్తున్న దసరా సినిమా నాని కెరీర్ కి మంచి బూస్టింగ్ ఇస్తుందని చెప్పొచ్చు. పాన్ ఇండియా రిలీజ్ ప్లాన్ చేస్తున్న ఈ సినిమాపై క్రేజ్ పెంచేందుకు నాని రీసెంట్ గా ఫ్యాన్స్ మీట్ కూడా ఏర్పాటు చేశాడు.

## జీవితంలో ఎన్నో కష్టాలు పడ్డాను.. సమంత ఎమోషనల్..!



గుణశేఖర్ దర్శకత్వంలో దిల్ రాజు సమర్పణలో నీలిమ గుణ నిర్మిస్తున్న సినిమా శాకుంతలం. సమంత ప్రధాన పాత్రలో నటించిన ఈ సినిమా ట్రైలర్ రిలీజ్ ఈవెంట్ లేటెస్ట్ గా జరిగింది. కొన్నాళ్లుగా మయోసైటిస్ కారణంగా మీడియా కు దూరంగా ఉంటూ వచ్చిన సమంత ఆఫ్టర్ షార్ట్ గ్యాప్ సినిమా ట్రైలర్ రిలీజ్ ఈవెంట్ లో పాల్గొన్నారు. డైరెక్టర్ గుణశేఖర్ మాట్లడుతూ ఎమోషనల్ అవగా ఆయనతో పాటు సమంత కూడా ఎవెూషనల్ అయ్యారు. ఇక శాకుంతలమ ట్రైలర్ రిలీజ్ ఈవెంట్ లో సమంత మాట్లాడుతూ చాలా రోజులుగా ఈ టైం కోసం ఎదురు చూస్తున్నా.. శాకుంతలం తన మనసుకి చాలా దగ్గరైన సినిమా అని అన్నారు. గుణశేఖర్ గారు ఈ సినిమా కోసం ఎంతో కష్టపడ్డారు. ఆయన కష్టాన్ని చూసి ఓపిక తెచ్చుకుని ఇక్కడికి వచ్చానని అన్నారు సమంత. కొంతమందికి సినిమా వాళ్ల జీవితంలో భాగంగా ఉంటుంది. కానీ గుణశేఖర్ గారికి సినిమానే జీవితం. ఆయన ప్రతి సినిమాకు పెట్టినట్టుగానే ఈ సినిమాకు ప్రాణం పెట్టారని అన్నారు సమంత. కథ వినగానే సినిమా ఎలా తీస్తారా అన్న డౌట్ వచ్చింది. కానీ మన ఊహకు దాటి సినిమా కొన్ని సార్లు జరుగుతుంది. శాకుంతలం చూశాక నాకూ అదే అనిపించిందని అన్నారు సమంత. సినిమా చూశాక గుణశేఖర్ కాళ్ల మీద పడ్డానని అన్నారు సమంత. ఈ సినిమాకు సపోర్ట్ గా నిలిచినందుకు దిల్ రాజు గారికి థ్యాంక్స్ అని చెప్పారు సమంత. జీవితంలో ఎన్నో కష్టాలు ఎదుర్కుంటూ వస్తున్నా కానీ ఒక్కటి మాత్రం ఎప్పటికీ మారదు. అదే సినిమా.. సినిమాను నేను ఎంతగా ప్రేమిస్తానో సినిమా కూడా నన్ను అంతగా ప్రేమిస్తుంది. ఈ మూవీ తో మీ ప్రేమ ఇంకా పెరగాలని అనుకుంటున్నానని అన్నారు సమంత. వేదిక మీద సమంత మాట్లాడటం మొదలు పెట్టిన టైం లో ఆమె ఫ్యాన్స్ అరిచి గోలలు చేశారు. ఓ విధంగా అనారోగ్యం తో ఉన్న సమంతకు ఫ్యాన్స్ ఇచ్చిన ఈ బూస్టింగ్ ఆమెని త్వరగా కోలుకునేలా చేస్తుందని చెప్పొచ్చు. సౌత్ లో ముఖ్యంగా తెలుగులో ఏదైనా ప్రయోగాలు చేయాలి అంటే అది సమంత మాత్రమే అనేలా ప్రూవ్ చేసుకుంటుంది సమంత.

## అతిలోక సుందరి వారసురాలవ్వడం ఆమె అదృష్టం



అతిలోక సుందరి శ్రీదేవి నట వారసురాలిగా ఆమె కుమార్తె జాన్వీ కపూర్ తెరంగేట్రం చేసిన విషయం తెల్సిందే. శ్రీదేవి బతికి ఉన్న సమయంలోనే జాన్వీ కపూర్ మొదటి సినిమా షూటింగ్ ప్రారంభం అయ్యింది. కానీ శ్రీదేవి చనిపోయిన తర్వాత జాన్వీ మొదటి సినిమా విడుదల అయ్యింది. హిందీలో ఇప్పటికే పలు సినిమాలో జాన్వీ కపూర్ ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెల్సిందే. సినిమాలు మరియు సిరీస్ లతో జాన్వీ కపూర్ ఇప్పటి వరకు ఉత్తర భారతంలో సక్సెస్ లను దక్కించుకోలేక పోయింది. కేవలం హాట్ ఫొటో షూట్స్ మరియు వీడియోల కారణంగానే అక్కడ గుర్తింపు దక్కించుకుంది. అంతే కాకుండా శ్రీదేవి వారసురాలు అవ్వడం మరియు బోనీ కపూర్ కూతుర అవ్వడం వల్ల అక్కడ చాలా సినిమాలే చేసింది. సక్సెస్ లేకున్నా అక్కడ ఆఫర్లు వస్తున్నాయి. ఇండస్ట్రీలో ఆమెకు పెద్దగా అక్కడ క్రేజ్ దక్కడం లేదు. అయినా కూడా ఆఫర్లు అయితే వస్తున్నాయి. హిందీలో తక్కువ పారితోషికంతో సినిమాలు చేస్తున్న జాన్వీ కపూర్ సౌత్ సినిమాల విషయానికి వస్తే మాత్రం డబుల్ పారితోషికం డిమాండ్ చేస్తోంది. అంతే కాకుండా పలు కండీషన్స్ పెడుతుందట. శ్రీదేవి కి సౌత్ లో ముఖ్యంగా తెలుగు లో ఉన్న క్రేజ్ కారణంగా జాన్వీ కపూర్ ను తెలుగు సినిమా ల్లో చూపించాలని తెలుగు ఫిల్మ్ మేకర్స్ ఆసక్తిగా ఉన్నారు. స్టార్ హీరోలు కూడా జాన్వీ కపూర్ తో నటించేందుకు ఆసక్తిగా ఉన్నట్లుగా తెలుస్తోంది. అందుకే జాన్వీ కపూర్ ఎన్టీఆర్ మరియు రామ్ చరణ్ వంటి బడా హీరోల సినిమాలతో టాలీవుడ్ లో ఎంట్రీ ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. హిందీలో సక్సెస్ లు లేకపోవడంతో చాలా తక్కువ పారితోషికం ను ఈ అమ్మడికి నిర్మాతలు ఆఫర్ చేస్తున్నారట. కానీ టాలీవుడ్ లో మాత్రం ఈమెకు ఉన్న క్రేజ్ మరియు ఈమెకు ఉన్న ఫాలోయింగ్ నేపథ్యంలో భారీ పారితోషికంను డిమాండ్ చేస్తున్నట్లుగా సమాచారం అందుతోంది. ఇటీవల ఒక టాలీవుడ్ స్టార్ హీరో సినిమాకు ఈమె కోటికి పైగా డిమాండ్ చేసింది అనేది టాక్. ఆమె అడిగినంత పారితోషికం ఇచ్చేందుకు కూడా నిర్మాతలు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారట. ఈ ఏడాది కాకున్నా వచ్చే ఏడాదిలో అయినా జాన్వీ కపూర్ తెలుగు సినిమాల ద్వారా తెలుగు ప్రేక్షకుల ముందుకు రావడం కన్ఫర్మ్ అయ్యింది. తెలుగు లో రెండు మూడు సక్సెస్ లు పడితే కచ్చితంగా టాలీవుడ్ స్టార్ హీరోయిన్ గా జాన్వీ కపూర్ నిలిచే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి.

## అక్కినేని హీరోలందరితో బుట్టబొమ్మ రొమాన్స్!



కింగ్ నాగార్జునతో బుట్టబొమ్మ పూజాహెగ్డే కలిసి పని చేసిందా? ఇద్దరు సైలెంట్ గా షూట్ పూర్తి చేసి సర్ ప్రైజ్ చేస్తున్నారా? అంటే అవుననే తెలుస్తోంది. మరి ఇద్దరు ఏ సినిమాలో జంటగా నటించినట్లు? అంటే వివరాల్లోకి వెళ్లాల్సిందే. ఈ కాంబో చేతులు కలిపింది సినిమా కోసం కాదు. ఓ కమర్శియల్ యాడ్ కోసం అని తెలుస్తోంది. శనివారం ఇద్దరి మధ్య ఈ యాడ్ షూట్ జరిగింది. దానికి సంబంధించిన ఫోటోలు కొన్ని నెట్టింట వైరల్ అవుతున్నాయి. అవి చూసిన అభిమానులు ఇదేం సర్ ప్రైజ్ అంటూ సందేహిస్తున్నారు. ఇదొక ఫ్రూట్ జ్యూస్ డ్రింక్ బ్రాండ్ యాడ్. ఈ ప్రకటనలో నాగార్జున –పూజా హెగ్డే సాధారణ శైలికి భిన్నంగా కనిపించారు. యాడ్ ప్రసారం అయితే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది. ఇద్దరు బ్రాండ్స్ ని ఎండార్స్ చేయడంలో ఆరితేరిన వారే. నాగార్జున చాలా కాలంగా కమర్శియల్స్ చేస్తున్నారు. గత కొంత కాలంగా ఆయన సినిమాల కన్నా ఎక్కువగా యాడ్స్ చేస్తున్నారు. వాటి ద్వారానే కోట్ల ఆదాయం ఆర్జిస్తున్నారు. ఇక నటిగా పాపులర్ అయిన తర్వాత పూజాహెగ్డే కమర్శియల్స్ బాగానే చేస్తోంది. వివిధ ప్రొడక్ట్ లకు ప్రచారకర్తగా వ్యవరించి రెండు చేతులా సంపాదిస్తుంది. అయితే అమ్మడికి ఈ ఏడాది నిరాశే ఎదురైంది. విడుదలైన స్టార్ హీరోల చిత్రాల్ని బాక్సాఫీస్ వద్ద ఘోరంగా బోల్తా కొట్టాయి. బాలీవుడ్ లోనూ అదే పరిస్థితి. ఆ రకంగా టాలీవుడ్..కోలీవుడ్ తో పాటు నిరాశ తప్పలేదు. అమ్మడు నాగార్జున తనయులు నాగచైతన్య..అఖిల్ తోనూ రొమాన్స్ చేసిన సంగతి తెలిసిందే. చైతన్యతో 'ఒక లైలా కోసంలో'.... అఖిల్ తో 'బ్యాచిలర్' సినిమా చేసింది. తాజాగా కింగ్ తో యాడ్ లోనూ కలిసి నటించింది. ఆ రకగా అక్కినేని హీరోలందరితో అమ్మడు రొమాన్స్ చేసింది. నాగార్జునతో ఓ సినిమా కూడా చేసేస్తే బ్యాలెన్స్ అయిపోతుంది. ప్రస్తుతం నాగార్జున రైటర్ ప్రసన్న కుమార్ ని దర్శకుడిగా పరిచయం చేస్తూ ఓ సినిమా చేయడానికి రెడీ అవుతున్నారు.

## యంగ్ టైగర్ లాస్ ఏంజిల్స్ లోనూ చించేసాడుగా!



యంగ్ టైగర్ ఎన్టీఆర్ ఇప్పటివరకూ ప్రేక్షకాభిమానులు సహా మీడియాకి మంచి నటుడిగానే పరిచయం. నటుడిగా ఎంట్రీ ఇచ్చిన కొన్నాళ్లకే తెలుగు దేశం పార్టీ తరుపున ప్రచార బరిలోకి దిగి తనదైన వాక్చుతర్యంతో ఆకట్టుకున్నారు. దీంతో సీనియర్ ఎన్టీఆర్ తర్వాత..నారా చంద్రబాబు నాయుడు తర్వాత పార్టీ నడిపించే సత్తా ఉన్న వారని అందరికీ అర్థమైంది. ప్రచార సభల్లో తనదైన శైలి వాక్చుతర్యంతో ఆకట్టుకోవడం చిన్న విషయం కాదు. టైగర్ కెరీర్ ఆరంభంలోనే తానో గొప్ప లీడర్ క్వాలిటీస్ ఉన్న వ్యక్తిగా పాపులర్ అయ్యాడు. తాజాగా 'ఆర్ ఆర్ ఆర్' సినిమాతో తనలో దాగిన అన్నిరకాల ప్రతిభల్ని ఒక్కొక్కటిగా తీస్తున్నట్లు కనిపిస్తుంది. ఈ సినిమాకి మలయాళం మినహా అన్ని భాషల్లోనూ టైగర్ సొంతంగా డబ్బింగ్ చెప్పారు. అటుపై ' ఆర్ ఆర్ ఆర్' జపాన్ రిలీజ్ సందర్భంగా ఏకంగా జపనీస్ భాషలోనే స్పీచ్ ఇచ్చి ఆకట్టుకున్నారు. దీంతో తెలుగు..ఇంగ్లీష్..హిందీతో పాటు జపానీస్ కూడా తెలుసులే అనుకున్నారంతా.

కానీ తారక్ లో అంతకు మించిన భాషా నైపుణ్యం దాగి ఉందని మరోసారి లాస్ ఎంజిల్స్ వేదికగా ప్రూవ్ అయింది. 'ఆర్ ఆర్ ఆర్' ఇటీవల లాస్ ఏంజిల్స్లోని డీజీఏ థియేటర్లో స్క్రీనింగ్ అయింది. ఈ షోకి ఎన్టీఆర్ .. రాజమౌళి సహా అంతా హాజరయ్యారు. ఇదే వేకదిపై తారక్ అమెరికన్ యాసతో అదరగొట్టేసారు. అమెరికన్ వెస్టన్ ప్రజల్ని తన భాషతో సర్ ప్రైజ్ చేసారు. తారక్ లో ఆ స్లాంగ్ చూసి మీడియా సైతం షాక్ అయింది. ఓ తెలుగు నటుడు..భారతీయుడు అమెరికన్ లాంగ్వేజ్ ని ఇరగదీస్తున్నాగా అంటూ అంతా ముక్కుమీద వేలేసుకుని సైలెంట్ అయిపోయారు. అమెరికన్ యాసతో పశ్చిమాన్ని మరోసారి అబ్బురపరిచాడు.


స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్
కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

PAY BACK TO SOCIETY SNEHA CLUB
SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం
కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల
కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
| --- | --- | --- |
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046
7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com


Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989